www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily
సంపుటి : 15 సంచిక : 85 | శుక్రవారం 3, జనవరి 2025 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | ఉత్తరాంధ్ర | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00







# 14 నుంచి రైతు భరోసా

- రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించే యోచన
- అసలు సిసలు సాగుదారులకే సాయం
- కేబినేట్ సబ్ కమిటీలో మరోమారు చర్చ



వార్త 2లో

రైతు భరోసాపై చర్చించిన కేబినేట్ సబ్‌కమిటీ ఇక సాగు రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయించింది. మంత్రివర్గానికి చేయాల్సిన సిఫార్సులపై చర్చించేందుకు మంత్రివర్గ ఉపసంఘం గురువారం సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సాగు చేసే రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలని నిర్ణయించింది. రైతు భరోసాకు ఐటీ చెల్లింపు, భూమి పరిమితి పెట్టవద్దని కమిటీ అభిప్రాయపడింది. రైతుల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని సబ్ కమిటీ నిర్ణయించింది. అధికారుల సర్వే, శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా సాగు భూములు గుర్తించనున్నారు.



## జడ్జిల నియామకాలను వెంటనే చేపట్టండి వినోద్‌కుమార్

వార్త 2లో

తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి వెంటనే జోక్యం చేసుకుని పూర్తి స్థాయిలో జడ్జిల నియామకానికి చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ మాజీ ఎంపీ వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. జడ్జిలు పూర్తి స్థాయిలో ఉంటేనే తెలంగాణకు న్యాయం జరుగుతుందన్నారు.



## క్రీడా అవార్డులు ప్రకటించిన కేంద్రం

వార్త 2లో

నలుగురికి మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న పురస్కారాలు



## చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభోత్సవం తేదీ ఖరారు

చర్లపల్లి రైల్వే టెర్మినల ప్రారంభోత్సవం తేదీ ఖరారైంది. జనవరి 6వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్‌గా రైల్వే టెర్మినల్‌ను ప్రారంభించనున్నారు. రూ.413 కోట్లతో ఏర్పాటు చేసిన చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను గతేడాది డిసెంబర్ 28 ప్రారంభించేందుకు దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఏర్పాట్లు చేశారు. అయితే మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి చెందడంతో కార్యక్రమం వాయిదా పడింది. మాజీ ప్రధాని మృతి కారణంగా వారం రోజులపాటు కేంద్ర ప్రభుత్వం సంతాప దినాలు ప్రకటించింది.

వార్త 2లో



## రైతు భరోసాపై షరతులా..?

సీఎం రేవంత్‌రెడ్డిపై ఎమ్మెల్సీ కవిత ఫైర్

వార్త 2లో



## తెలంగాణలో క్రీడాకారులకు ప్రోత్సాహం

దీప్తి జివాంజికి సిఎం రేవంత్ అభినందనలు



వార్త 2లో



## ఈడి ముందుకు అరవింద్ కుమార్

వార్త 2లో

## పెళ్లిపేరుతో మహిళకు వేధింపులు

వార్త 2లో

## గోవాలో ఏపీ యువకుడి దారుణ హత్య

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

న్యూ ఇయర్ వేడుకల వేళ గోవాలో దారుణం జరిగింది. కొత్త సంవత్సరం వేడుకలకు గోవా వెళ్లిన ఆంధ్రప్రదేశ్ యువకుడిని దారుణంగా హత్య చేశారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. వివరాల్లోకి వెళ్తే.. న్యూ ఇయర్ వేడుకల కోసం తాడేపల్లిగూడెం నుంచి ఓ ఎనిమిది మంది యువకులు గోవా వెళ్లారు. డిసెంబర్ 29వ తేదీన అర్ధరాత్రి గోవాలోని ఓ రెస్టారెంట్‌లో 8 మంది దిగారు. 31న అర్ధరాత్రి ఫుడ్ ఆర్డర్ విషయంలో వీరికి.. రెస్టారెంట్ సిబ్బందికి మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. ఫుడ్ రేట్ల గురించి ప్రశ్నించిన యువకులపై రెస్టారెంట్ నిర్వాహకులు దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో రవితేజ అనే యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలిస్తుండగా రవితేజ ప్రాణాలు కోల్పోయాడు.

## రైతు భరోసా కమిటీలతో కాలయాపన

### ప్రభుత్వ తీరుపై మండిపడ్డ బిజెఎల్పినేత



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

కౌలు రైతులు, రైతులకు రైతు భరోసా ఇవ్వకుండా కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నారని భాజపా పక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. హైదరాబాద్‌లోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'రైతు కూలీలకు రూ. 12 వేలు ఇస్తామన్నారు. గతేడాది డిసెంబరు 28 నాటికే ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఎం దుకు ఇవ్వలేదు? రైతులను ఆదుకునే చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు? రైతు కూలీలకు ఆర్థిక భరోసా దక్కకుండా అడ్డుకుంటున్న దెవరు? బ్జడెట్‌లో కేటాయింపులు చేశారు కానీ, ఇప్పటివరకు ఇవ్వలేదు. 15 లక్షల మంది రైతు కూలీలకు రూ.900 కోట్లు ఇస్తున్నామని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించినా ఇప్పటికీ ఇవ్వలేదు. రైతు భరోసాపై సబ్ కమిటీ వేసి 5 నెలలు గడచినా.. విధివిధానాలు ఖరారు చేయలేదు. ఈ నెల 4న జరిగే కేబినెట్ భేటీలో రైతు భరోసాపై తుది నిర్ణయం తీసుకోవాలని భా జపా డిమాండ్ చేస్తోందని మహేశ్వర్‌రెడ్డి తెలి పారు.

## కల్వకుంట్ల కుటుంబం జైలుకెళ్లక తప్పదు

### ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంచలన వ్యాఖ్యలు



జనగాం, అక్షిత ప్రతినిధి :

మాజీ సీఎం కేసీఆర్ కుటుంబంపై మాజీ మంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఆయన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్లు కేసీఆర్ కుటుంబం పెద్దఎత్తున తెలంగాణ వనరులను కొల్లగొట్టి అవినీతికి పాల్పడిందని ఆరోపించారు. నీతివంతులం.. నిజాయితీపరులమని మాట్లాడుతున్న మీ కుటుంబంపై ఎందుకు ఆరోపణలు వస్తున్నాయని నిలదీశారు. కేసీఆర్ కూతురు ఎమ్మెల్సీ కవిత లిక్కర్ కేసులో ఇరుక్కొని తీహార్ జైలులో ఎన్ని రోజులు ఉందో రాష్ట్ర ప్రజలందరికి తెలుసు. అలాగే ఫార్ములా ఈ కేసులో రేపో మాపో కేసీఆర్ కుమారుడు కేటీఆర్ కూడా జైలుకు వెళ్లబోతున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు కడియం శ్రీహరి. కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో కేసీఆర్, హరీష్‌రావు అనేక విధాలుగా సాంకేతిక తప్పులు చేశారని ఆరోపణలు గుప్పించారు. కల్వకుంట్ల కుటుంబం అంతా రేపో మాపో జైలులో ఊచలు లెక్కపెట్టబోతున్నారని షాకింగ్ కామెంట్స్ చేశారు. మీరు నిజాయితీపరులు అయితే మీపై ఇన్ని కేసులు ఎందుకు నమోదు అవుతున్నాయని నిలదీశారు. 2014లో కల్వకుంట్ల కుటుంబం ఆస్తులు ఎన్ని.. ఇప్పుడు ఎన్నో చెప్పాలని డిమాండ్ చేశారు.

## రైతులకు ఏదైనా జరిగితే అందుకు బీజేపీదే బాధ్యత : కేజ్రీవాల్

హైదరాబాద్ : అక్షిత ప్రతినిధి :

పంజాబ్ సరిహద్దులో నిరసన తెలుపుతోన్న రైతులకు ఏదైనా జరిగితే అందుకు బీజేపీదే బాధ్యత అని ఆమ్ ఆద్మీపార్టీ అధినేత, ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. రద్దుచేసిన మూడు వ్యవసాయ చట్టాలను దొడ్డిదారిలో ప్రవేశపెట్టేందుకు కేంద్రం సిద్ధమవుతోందని ఆరోపించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ఆ విషయమై అభిప్రాయాల సేకరణకు అన్ని రాష్ట్రాలకు కొత్త పాలసీకాపీలు పంపారని పేర్కొన్నారు. చట్టాలను రైతులు వ్యతిరేకించడంతో వాటిని రద్దుచేసిన సంగతి తెలిసిందే.

## జనవరి 3న మహిళా టీచర్స్ డే..

### తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి ::

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రతి ఏడాది జనవరి 3న సావిత్రి బాయి ఫులే జయంతిని మహిళా టీచర్స్ డేగా నిర్వహించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. మహిళల విద్య కోసం సావిత్రిబాయి ఫులే చేసిన కృషిని గౌరవించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టుగా తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా జనవరి 3వ తేదీని "మహిళా టీచర్స్ డే"గా నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించింది. ఇందుకోసం అయ్యే ఖర్చును విద్యా శాఖ బడ్జెట్ నుంచి కేటాయించాలని తెలిపింది. ఇందుకు సంబంధించి విద్యాశాఖ కూడా అవసరమైన చర్యలకు తక్షణమే తీసుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొంది.



# 14 నుంచి రైతు భరోసా

## రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించే యోచన

## అసలుసిసలు సాగుదారులకే సాయం

## కేబినేట్ సబ్ కమిటీలో మరోమారు చర్చ

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

రైతు భరోసాపై చర్చించిన కేబినేట్ సబ్‌కమిటీ ఇక సాగురైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయించింది. మంత్రివర్గానికి చేయాల్సిన సిఫార్సులపై చర్చించేందుకు మంత్రివర్గ ఉపసంఘం గురువారం సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సాగు చేసే రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలని నిర్ణయించింది. రైతు భరోసాకు ఐటీ చెల్లింపు, భూమి పరిమితి పెట్టవద్దని కమిటీ అభిప్రాయపడింది. రైతుల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని సబ్ కమిటీ నిర్ణయించింది. అధికారుల సర్వే, శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా సాగు భూములు గుర్తించనున్నారు. జనవరి 5 నుంచి 7 వరకు దరఖాస్తులు తీసుకునే అవకాశముంది. సంక్రాంతి తర్వాత రైతు భరోసాను చెల్లిస్తామన్న ప్రభుత్వం.. నాలుగో తేదీన జరిగే మంత్రివర్గ సమావేశంలో దీనిపై తుది నిర్ణయం తీసుకోనుంది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఛైర్మన్‌గా, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌బాబులు సభ్యులుగా ఏర్పాటైన ఉపసంఘం ఇప్పటికే పలు దఫాలుగా సమావేశమై చర్చించింది. రైతు భరోసా పంపిణీపై కీలక అప్‌డేట్ వచ్చింది. ఈ పథకం అమలు విధి విధానాల కోసం ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీ.. గురువారం నాడు కీలక సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో రైతు భరోసాకు సంబంధించి మంత్రివర్గ సభ్యులు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రైతు భరోసా ఎవరికి ఇవ్వాలి.. ఎంతమేర భూమికి ఇవ్వాలి.. ఈ పథకానికి సంబంధించిన నిధులు రైతుల ఖాతాల్లో ఎప్పటి నుంచి జమ చేయాలి.. అనే అంశాల పై సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగింది. క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో పంట పండించే ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలని చర్చించారు. అలాగే.. రైతు భరోసా కోసం రైతుల నుంచి అప్లికేషన్స్ తీసుకోవాలని నిర్ణయించారు. జనవరి 5వ తేదీ నుంచి 7వ తేదీ వరకు దరఖాస్తులు తీసుకోవాలని నిర్ణయించారు. అయితే, ఈ తేదీలను ఇంకా ఖరారు చేయలేదు. ఇక జనవరి 14వ తేదీన సంక్రాంతి పర్వదినం సందర్భంగా.. రైతుల ఖాతాల్లో రైతు భరోసా పథకం నిధులు జమ చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది.

# రైతు భరోసాపై షరతులా..?

## సీఎం రేవంత్‌రెడ్డిపై ఎమ్మెల్సీ కవిత ఫైర్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

రైతు భరోసా పథకానికి షరతులు, నిబంధనలు విధిస్తూ సీఎం రేవంత్ రెడ్డి అన్నదాతకు సున్నం పెట్టే ప్రయత్నం చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వంకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు భరోసా పథకం అమలుకు నిబంధనలను పెట్టడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. రైతులకు షరతులు విధించడమేంటని ప్రశ్నించారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న ప్రభుత్వాన్ని అడుక్కోవాలా అని నిలదీశారు. ఎటువంటి నిబంధనలను విధించకుండా బేషరతుగా రైతులందరికీ రైతు భరోసా నిధులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. గురువారం నాడు తన నివాసంలో జరిగిన బోధన్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ రైతు భరోసా పథకానికి కూడా దరఖాస్తులను స్వీకరించాలని ప్రభుత్వం నిర్ణయించడం దారుణమని అన్నారు. ఇప్పటికే ప్రజా పాలన దరఖాస్తుల పేరిట ప్రభుత్వం దరఖాస్తులను స్వీకరించిన విషయాన్ని గుర్తు చేసిన ఎమ్మెల్సీ కవిత ఇంకెన్ని దరఖాస్తులు తీసుకుంటారని ప్రశ్నించారు. రైతులను వ్యవసాయం చేసుకోనిస్తారా లేదా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటూ తిప్పలు పెడుతారా అని ప్రభుత్వాన్ని నిలదీశారు. కేసీఆర్ రైతాంగాన్ని కడుపులో పెట్టుకొని కాపాడుకున్నారని, కానీ ఈ కాంగ్రెస్ నాయకులు రైతాంగాన్ని కుదేలు చేస్తున్నారని అన్నారు. రైతు భరోసాకు షరతులు, నిబంధనలు పెట్టి పెట్టుబడి సాయాన్ని ఎగవేసే ప్రయత్నం చేస్తున్నారని ఎండగట్టారు. రైతు సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా గాలికొదిలేసిందని అన్నారు. కాగా, కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేక ఏర్పడిందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయమని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. ఏడాది పాలనలోనే కాంగ్రెస్ పార్టీ తీవ్ర వ్యతిరేకత మూటగట్టుకుందని తెలిపారు. ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు అన్యాయం చేస్తున్నదని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేక కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి చేతులెత్తేశారని, దాంతో ప్రజలు ఆ పార్టీ నాయకులపై గుర్రుగా ఉన్నారని తెలిపారు. మహిళలకు నెలకు రూ 2500 ఇస్తామని, 18 ఏళ్లు నిండిన ఆడబిడ్డలకు స్కూటీలు ఇస్తామని, కళ్యాణ లక్ష్మీ కింద తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ నమ్మించి మోసం చేసిందని ధ్వజమెత్తారు. రుణమాఫీ పేరిట రైతులను మోసం చేసిన సీఎం రేవంత్ రెడ్డి ఇప్పుడు రైతు భరోసాకు షరతులు విధించే ప్రయత్నిస్తూ దగా చేస్తున్నారని చెప్పారు. హామీల అమలుపై ప్రతీ ఒక్కరు గళమెత్తాల్సిన అవసరం ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలని కార్యకర్తలకు మార్గనిర్దేశం చేశారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు లేవనెత్తి ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని అన్నారు. ముఖ్యంగా గతంలో కేసీఆర్ అమలు చేసిన పథకాలు, కార్యక్రమాల వల్ల కలిగిన ప్రయోజనాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని వివరించారు. త్వరలో స్థానిక సంస్థలు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కలసికట్టుగా నడవాలని సూచించారు. కేసీఆర్, తాము అండగా ఉంటామని, స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని అన్నారు. ఈ సమావేశంలో బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ సతీమణి అయేషా ఫాతిమా, నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ గుప్తా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జడ్జిల నియామకాలను వెంటనే చేపట్టండి : వినోద్‌కుమార్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి వెంటనే జోక్యం చేసుకుని పూర్తి స్థాయిలో జడ్జిల నియామకానికి చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ మాజీ ఎంపీ వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. జడ్జిలు పూర్తి స్థాయిలో ఉంటేనే తెలంగాణకు న్యాయం జరుగుతుందన్నారు. తెలంగాణ భవన్‌లో వినోద్ కుమార్ మీడియాతో మాట్లాడారు. సరిగ్గా ఆరు సంవత్సరాల క్రితం లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో హైకోర్టు ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలిపాను. 2019 డిసెంబర్ 31 నాడు తెలంగాణకు ప్రత్యేక హైకోర్టు వచ్చింది. కేసీఆర్ హయాంలోనే మేము పార్లమెంట్‌లో ఒత్తిడి చేసిన ఫలితంగా హైకోర్టు జడ్జిల సంఖ్యను 42కు పెంచారు. తెలంగాణ హైకోర్టుకు 42 మంది జడ్జిలు ఉండాలని నిర్ణయం తీసుకున్నా.. ఎప్పుడూ 23 మందికి మించి భర్తీ చేయడం లేదు. తెలంగాణ జడ్జిల్లో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన వారు ఎవ్వరూ లేరు. పూర్తి స్థాయిలో జడ్జిలను నియమిస్తే దళిత, గిరిజన వర్గాలకు కూడా న్యాయం జరుగుతుంది అని వినోద్ కుమార్ పేర్కొన్నారు. హైకోర్టులో పెండింగ్ కేసుల సంఖ్య నానాటికి పెరిగి పోతోంది.. జడ్జిలు పూర్తి స్థాయిలో ఉంటే తప్ప కేసులు తొందరగా పరిష్కారం కావు. సామాజిక న్యాయం న్యాయ వ్యవస్థలో కూడా పాటించాల్సిందే. వేరే రాష్ట్రాల నుంచి తెలంగాణ హైకోర్టులో నలుగురు జడ్జిలు ఉన్నారు. జడ్జిలు పూర్తి స్థాయిలో ఉంటేనే తెలంగాణకు కూడా న్యాయం జరుగుతుందన్నారు వినోద్ కుమార్. శామీర్ పేటకు మెట్రో రైల్ ప్రాజెక్టు వస్తే ట్రాఫిక్ సమస్య పరిష్కారం కాదు. ఉత్తర తెలంగాణ జిల్లాల ప్రజల కష్టాలు పోవాలంటే నాగపూర్ తరహాలో జేబీఎస్ నుంచి శామీర్ పేట వరకు డబుల్ డెక్ ఫ్లై ఓవర్‌ను ఏర్పాటు చేయాలని వినోద్ కుమార్ డిమాండ్ చేశారు.

# ఈడి ముందుకు అరవింద్ కుమార్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫార్ములా ఈ రేసింగ్ కేసులో విచారణకు రావాల్సిందిగా మాజీ మంత్రి కేటీఆర్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి, ఐఏఎస్ అధికారు అరవింద్ కుమార్‌కు ఈడీ నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా శుక్రవారం ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌ను ఈడీ ముందు విచారణకు హాజరుకావాల్సి ఉంది. అయితే విచారణకు సంబంధించి ఈడీకి ఐఏఎస్ అధికారి తాజాగా లేఖ రాశారు. రేపు విచారణకు హాజరుకాలేనని లేఖలో అరవింద్ కుమార్ పేర్కొన్నారు. విచారణకు హాజరయ్యేందుకు కొంత సమయం ఇవ్వాలని ఐఏఎస్ అధికారి కోరారు. మరి అరవింద్ కుమార్ లేఖపై ఈడీ ఏ విధంగా స్పందిస్తుందో చూడాలి. మరోవైపు ఇదే కేసులో హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి ఈరోజు ఈడీ ముందు విచారణకు హాజరుకావాల్సి ఉంది. అయితే ఈడీ విచారణకు ఆయన డుమ్మా కొట్టారు. ఫార్ములా ఈ రేస్ కేసును దర్యాప్తు జరుపుతున్న జాయింట్ డైరెక్టర్‌కు బీఎల్ఎన్ రెడ్డి మెయిల్ చేశారు. విచారణకు రావడానికి తనకు మరింత సమయం కావాలని ఆయన కోరారు. బీఎల్ఎన్ రెడ్డి మెయిల్‌కు ఈడీ అధికారులు సానుకూలంగా స్పందించారు. తిరిగి ఎప్పుడు విచారణకు రావాలో తెలుపుతామని బీఎల్ఎన్ రెడ్డికి ఈడీ అధికారులు చెప్పారు. మరోవైపు ఈనెల 7న హాజరుకావాల్సిందిగా మాజీ మంత్రి కేటీఆర్‌కు కూడా ఈడీ అధికారులు నోటీసులు జారీ చేశారు. అయితే బీఎల్ఎన్ రెడ్డి, ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ విచారణకు డుమ్మా కొట్టిన నేపథ్యంలో మరి కేటీఆర్ కూడా విచారణకు హాజరవుతారా లేదా అనేది సస్పెన్స్‌గా మారింది. కాగా.. ఫార్ములా ఈ రేసింగ్ కేసులో అవకతవకలు జరిగాయని.. భారీగా నిధుల మళ్లింపు జరిగిందని నిర్ధారించిన ఏసీబీ ముగ్గురిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఏ1గా కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, ఏ3గా బీఎల్ఎన్ రెడ్డిని చేర్చుతూ ఏసీబీ కేసు ఫైల్ చేసింది. ఏసీబీ కేసు నమోదు చేయడంపై కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. ఏసీబీ కేసును కొట్టివేయాల్సిందిగా హైకోర్టులో క్వాష్ పిటిషన్ వేయగా.. న్యాయస్థానంలో కేటీఆర్‌కు ఊరట లభించింది. మొదటి రెండు సార్లు జరిగిన విచారణలో గత ఏడాది డిసెంబర్ 31 వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయవద్దంటూ హైకోర్టు ఆదేశించింది. తాజాగా డిసెంబర్ 31న జరిగిన విచారణలో కేటీఆర్‌ను ఎలాంటి అరెస్ట్ చేయవద్దంటూ పోలీసులను ఆదేశిస్తూ.. తీర్పును రిజర్వ్ చేసింది హైకోర్టు. అలాగే ఏసీబీ కేసుపై కేటీఆర్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. నూతన సంవత్సరం మొదటి రోజు ఈ కేసుపై మాట్లాడిన ఆయన న్యాయస్థానాలపై తనకు నమ్మకం ఉందని అన్నారు. న్యాయస్థాన తీర్పుపై తాను కూడా వెయిట్ చేస్తున్నట్లు తెలిపారు. ఏసీబీ కేసు లొట్టపీసు కేసు అంటూ వ్యాఖ్యలు చేశారు. తనను అరెస్ట్ చేయాలని రేవంత్ సర్కార్ పట్టుబట్టి కూర్చుందంటూ మాజీ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు.

# తెలంగాణలో క్రీడాకారులకు ప్రోత్సాహం

## దీప్తి జివాంజికి సీఎం రేవంత్

### అభినందనలు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తెలంగాణ అమ్మాయి, పారిస్ పారాలింపిక్స్ పతక విజేత దీప్తి జివాంజి అర్జున అవార్డుకు ఎంపికైన సందర్భంగా దీప్తి జివాంజికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. పారాలింపిక్స్‌లో భారత్ తరపున కాంస్య పతకం సాధించిన తెలంగాణ యువ అథ్లెట్, వరంగల్ జిల్లా ముద్దుబిడ్డ దీప్తి జీవాంజి విశిష్ట క్రీడా పురస్కారం అర్జున అవార్డు 2024కు ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. అంతర్జాతీయ, జాతీయ క్రీడల్లో సత్తా చాటే యువ క్రీడాకారులను ప్రోత్సహించాలనే ప్రజా ప్రభుత్వ స్పోర్ట్స్ పాలసీలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి దీప్తికి రూ.1 కోటి నగదు బహుమతితో పాటు గ్రూప్-2 స్థాయి ప్రభుత్వ ఉద్యోగం, వరంగల్‌లో 500 గజాల స్థలం కేటాయించిన విషయం తెలిసిందే. తెలంగాణ యువ క్రీడాకారులు మరింతగా రాణించాలని, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, రాష్ట్ర వ్యాప్తంగా నిర్మితం కానున్న స్పోర్ట్స్ కాంప్లెక్సులు అందుకు దోహదపడతాయని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అలాగే, క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డుకు ఎంపికైన గుకేష్ (చెస్), హర్మన్ ప్రీత్ సింగ్ (హాకీ), ప్రవీణ్ కుమార్ (ప్యారా అ÷-లథెటిక్స్), మను బాకర్ (షూటింగ్)లకు సైతం సీఎం రేవంత్ కంగ్రాట్స్ చెప్పారు. వీరితో పాటు 2024కు సంబంధించి వివిధ క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అర్జున, ద్రోణాచార్య అవార్డులకు ఎంపికైన క్రీడాకారులు, కోచ్‌లకు కూడా రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు.

# క్రీడా అవార్డులు ప్రకటించిన కేంద్రం

## నలుగురికి మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న పురస్కారాలు

## డి.గుకేశ్, హర్మన్‌ప్రీత్ సింగ్, ప్రవీణ్ కుమార్, మను బాకర్‌ల ఎంపిక

## అర్జున అవార్డుకు 32మంది, ద్రోణాచార్య అవార్డుకు ఐదుగురి ఎంపిక

## అర్జున అవార్డుల్లో తెలుగమ్మాయిలు దీప్తి, యర్రాజీలకు చోటు

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :

క్రీడా రంగంలో విశేష ప్రతిభకనబరిచిన క్రీడాకారులను అవార్డులతో కేంద్రం గౌరవించింది. భారత అత్యున్నత క్రీడా పురస్కారమైన మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న పురస్కారాలకు నలుగురిని ఎంపిక చేసిన కేంద్రం.. అర్జున అవార్డుకు 32మందిని, ద్రోణాచార్య అవార్డుకు ఐదుగురిని ఎంపిక చేసింది. భారత అత్యున్నత క్రీడా పురస్కారమైన మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. 2024 ఏడాదికి గాను నలుగురు క్రీడాకారులను ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాలకు ఎంపిక చేసింది. చెస్ విభాగంలో డి.గుకేశ్, హాకీ విభాగంలో హర్మన్‌ప్రీత్ సింగ్, పారా అథ్లెట్ విభాగంలో ప్రవీణ్ కుమార్, షూటింగ్ విభాగంలో మను బాకర్‌ను ఈ అవార్డులు వరించాయి. అలాగే, 32మందిని అర్జున, ఐదుగురికి ద్రోణాచార్య పురస్కారాలకు ఎంపిక చేశారు. అర్జున పురస్కారాలు దక్కించుకున్నవారిలో 17మంది పారా అథ్లెట్స్ ఉండటం విశేషం. జనవరి 17న ఉదయం 11గంటలకు రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాటు చేసే ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా వీరంతా పురస్కారాలను అందుకుంటారని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడామంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో వెల్లడించింది. భారత స్వాతంత్య్రం వచ్చాక.. ఒకే ఒలింపిక్ గేమ్స్‌లో రెండు పతకాలు సాధించిన తొలి అథ్లెట్‌గా మను బాకర్ ఘనత సాధించింది. 2024 పారిస్ ఒలింపిక్స్ షూటింగ్ వ్యక్తిగత విభాగంతోపాటు మిక్స్‌డ్ డబుల్స్‌లో కాంస్యాలను సొంతం చేసుకుంది. తొలి జాబితాలో ఆమె పేరు లేకపోవడంతో తీవ్ర స్థాయిలో విమర్శలు వచ్చాయి. ఇప్పుడు ప్రకటించిన జాబితాలో పేరు ఉండటంతో క్రీడాభిమానులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ విజేతగా నిలిచి చరిత్ర సృష్టించిన గుకేశ్‌కు ఖేల్ రత్న అవార్డు వరించింది. ఫైనల్‌లో చైనా ప్లేయర్‌పై అద్భుత విజయంతో ఛాంపియన్‌గా నిలిచాడు. ఒలింపిక్స్‌లో వరుసగా భారత్ రెండో పతకం సాధించడంలో హాకీ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ కీలక పాత్ర పోషించాడు. పారాలింపిక్స్‌లో ప్రవీణ్ కుమార్ హై జంప్ విభాగంలో బంగారు పతకం సాధించాడు. ఇక అర్జున అవార్డులు దక్కిన వారిలో ఇద్దరు తెలుగు అమ్మాయిలు ఉన్నారు. జ్యోతి యర్రాజి (అ÷-లథెటిక్స్),దీప్తి జువ్వాంజి ఉన్నారు. ఇక మిగిలిన వారిలో అన్ను రాణి (అ÷-లథెటిక్స్), నీతు (బాక్సింగ్), స్వీటీ బురా (బాక్సింగ్), అవంతిక అగర్వాల్ (చెస్), సలీమా (హాకీ), అభిషేక్ (హాకీ), సంజయ్ (హాకీ), జర్మన్‌ప్రీత్ సింగ్ (హాకీ), సుఖ్‌జీత్ సింగ్ (హాకీ)స్వప్నిల్ సురేష్ కుసాలే (షూటింగ్), సరబ్‌జోత్ సింగ్ (షూటింగ్), అభయ్ సింగ్ (స్క్వాష్), సజన్ ప్రకాశ్ (స్విమ్మింగ్),అమన్ (రెజ్లింగ్),రాకేశ్ కుమార్ (పారా ఆర్చర్),ప్రీతి పాల్ (పారా అథ్లెటిక్స్),అజీత్‌సింగ్ (పారా అథ్లెటిక్స్),సచిన్ సర్జేరావు ఖిలారి (పారా అథ్లెటిక్స్),ప్రణవ్ సూర్మ (పారా అథ్లెటిక్స్),హెచ్. హోకాటో సీమ(పారా అథ్లెటిక్స్), సిమ్రాన్ (పారా అథ్లెటిక్స్), నవ్‌దీప్ (పారా అథ్లెటిక్స్), నితీశ్ కుమార్ (పారా బ్యాడ్మింటన్), తులసీమతి మురుగేశన్ (పారా బ్యాడ్మింటన్), నిత్య శ్రీ సుమతి శివన్ (పారా బ్యాడ్మింటన్)

మనీశా రాం దాస్ (పారా బ్యాడ్మింటన్), కపిల్ పర్మార్ (పారా జుడో),మోనా అగర్వాల్ (పారా షూటింగ్)

రుబినా ఫ్రాన్సిస్ (పారా షూటింగ్), అర్జున అవార్డ్స్ (లైఫ్‌టైమ్), సుచా సింగ్ (అ÷-లథెటిక్స్), మురళీకాంత్ రాజారాం పెట్కర్ (పారా స్విమ్మింగ్) ఉన్నారు. ఇక ద్రోణాచార్య అవార్డులు (కోచ్‌లు) దక్కించుకున్న

వారిలో సుభాష్ రాణా (పారా షూటింగ్), దీపాలీ దేశ్‌పాండే (షూటింగ్), సందీప్ సంగ్వాన్ (హాకీ), లైఫ్‌టైం కేటగిరీలో.. మురళీధరన్ (బ్యాడ్మింటన్), అర్మాండో అగ్నెలో కొలాకో (ఫుట్‌బాల్) ఉన్నారు.

# చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభోత్సవం తేదీ ఖరారు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

చర్లపల్లి రైల్వే టెర్మినల ప్రారంభోత్సవం తేదీ ఖరారైంది. జనవరి 6వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్‌గా రైల్వే టెర్మినల్‌ను ప్రారంభించనున్నారు. రూ.413 కోట్లతో ఏర్పాటు చేసిన చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను గతేడాది డిసెంబర్ 28 ప్రారంభించేందుకు దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఏర్పాట్లు చేశారు. అయితే మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి చెందడంతో కార్యక్రమం వాయిదా పడింది. మాజీ ప్రధాని మృతి కారణంగా వారం రోజులపాటు కేంద్ర ప్రభుత్వం సంతాప దినాలు ప్రకటించింది. ఈ మేరకు కార్యక్రమం వాయిదా పడింది. అయితే తాజాగా జనవరి 6వ తేదీన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు అశ్వినీ వైష్ణవ్, కిషన్ రెడ్డి నేరుగా పాల్గొనగా.. ప్రధాని మోదీ మాత్రం వర్చువల్‌గా హాజరై రైల్వే టెర్మినల్‌ను ప్రారంభిస్తారు. అయితే రెండు నెలల్లో మొత్తం నాలుగు సార్లు టెర్మినల్ ప్రారంభోత్సవం వాయిదా పడడం రైల్వే వర్గాలను తీవ్రంగా నిరాశపరిచింది. మరో కొత్త తేదీ ప్రకటించడంతో ఈసారైనా ఎలాంటి అవాంతరాలూ లేకుండా కార్యక్రమం జరగాలని రైల్వే అధికారులు, తెలంగాణ వాసులు కోరుకుంటున్నారు. జనవరి 6న చర్లపల్లి టెర్మినల్ ప్రారంభమైతే సుమారు 50 వేల మంది ప్రయాణికులకు మోక్షం లభిస్తుంది. గంటల తరబడి ట్రాఫిక్ సమస్య నుంచి వారికి విముక్తి కలుగుతుంది. చర్లపల్లి వద్ద ప్రస్తుతం 26 రైళ్లు ఆగుతుండగా.. ఈ టెర్మినల్ అందుబాటులోకి వస్తే ప్రతి రోజూ 50 రైళ్లు రాకపోకలు సాగిస్తాయి. దీంతో వేగంగా గమ్య స్థానాలకు వెళ్లే అవకాశం ఉంటుంది. రైల్వే అధికారులు ప్రస్తుతం ఇక్కడ 2 ఎంఎంటీఎస్ ప్లాట్‌ఫాంలతో కలిపి మ్నొత్తం 9 ప్లాట్‌ఫాంలు, 6 ఎస్కలేటర్లు, 2 ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు ఏర్పాటు చేశారు. అలాగే ప్రయాణికుల కోసం ఉచిత వైఫై సౌకర్యం కల్పించేందుకు ప్రణాళికలు రచించారు. వెయిటింగ్ ఏసీ, నాన్ ఏసీ హాల్స్, ఫుడ్ కోర్టులు, రెస్టారెంట్లు, రిజర్వేషన్ కౌంటర్లు, టికెట్ కౌంటర్లు వంటివి సైతం సిద్ధం చేశారు. ఇది ప్రారంభమైతే హైదరాబాద్, సికింద్రాబాద్, కాచిగూడ రైల్వేస్టేషన్లపై ప్రయాణికుల భారం తగ్గనుంది.

# పెళ్లిపేరుతో మహిళకు వేధింపులు

## అరెస్ట్ చేసిన పోలీసులు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ప్రేమ, పెళ్లి పేరుతో టీవీ సీరియల్ నటిని వేధింపులకు గురిచేసిన యువకుడిని జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్టు చేశారు. పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన ఓ మహిళ(29) యూసుఫ్‌గూడ ప్రాంతంలో తన పిల్లలతో కలిసి నివసిస్తోంది. సెప్టెంబరు నెలలో ఓ సీరియల్‌లో చేస్తున్న సమయంలో బత్తుల ఫణితేజ అనే వ్యక్తితో ఏర్పడిన పరిచయం స్నేహంగా మారింది. ఈ క్రమంలోనే నవంబరులో ఆమెను వివాహం చేసుకోవడానికి అతను ముందుకు రాగా.. తనకు పెళ్లై భర్తకు దూరంగా, ఇద్దరు పిల్లలతో కలిసి ఉంటున్న విషయాన్ని చెప్పి.. పెళ్లికి నిరాకరించింది. దీంతో అప్పటి నుంచి అతను అసభ్యకరమైన సందేశాలు, వీడియోలు ఆమె వాట్సప్‌నకు పంపుతున్నాడు. ఆమె అత్త ఇంటి చిరునామా తెలుసుకొని అక్కడికి వెళ్లి ఆమె గురించి చెడుగా చెప్పాడు. బాధితురాలు జూబ్లీహిల్స్‌లో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో నిందితుడు కాళ్ల బేరానికి వచ్చాడు. తన ప్రవర్తన కారణంగానే ఇదంతా జరిగిందని ఆమెకు సెల్ఫీ వీడియో పంపించాడు. బాధితురాలి క్యారెక్టర్‌ను దిగజార్చేవిధంగా దుష్ప్రచారం చేయడంతో ఫణి తేజను అరెస్ట్ చేసి రిమాండ్‌కి తరలించినట్టు జూబ్లీహిల్స్ పోలీసులు తెలిపారు.

# కొనసాగుతున్న సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమ్మె

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

రాష్ట్రంలో సమగ్ర శిక్ష అభియాన్ ఉపాధ్యాయుల సమ్మె కొనసాగుతోంది. 24వ రోజు ఉద్యోగులు వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ట్వీట్లను ఫ్లెక్సీ కొట్టించి నిరసన తెలిపారు. ఇక సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రుల ఫొటోలను ఫేస్ మాస్కులుగా ధరించిన నిరసన వ్యక్తం చేశారు. తమకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఆయా జిల్లా కేంద్రాల్లో ఉద్యోగులు భారీ ర్యాలీ తీశారు. కలెక్టరేట్ల ఎదుట ఎస్ఎస్ఏ ఉపాధ్యాయుల రిలే నిరాహారదీక్షలు నిర్వహించారు. విద్యాశాఖలో ఎస్ఎస్ఏ ఉద్యోగులను విలీనం చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఎస్ఏ ఉద్యోగులు పలు జిల్లాల్లో వంటా వార్పు కార్యక్రమం కూడా నిర్వహించారు. తమకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని సీఎం రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. నారాయణపేట, ఆదిలాబాద్, జనగామ, జోగులాంబ గద్వాలతో పాటు పలు జిల్లాల్లో వంటా వార్పు నిర్వహించారు.

# కలెక్టర్ జిల్లా రెవెన్యూ అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

## -తెలంగాణ గ్రామ రెవిన్యూ అధికారుల సంక్షేమసంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు




**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

నూతన సంవత్సరం సందర్భంగా ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజ్మెల్ ఖాన్ రెవిన్యూ ఆధనపు కలెక్టర్ పిన్ రెడ్డి శ్రీనివాసరెడ్డి డిఆర్ఓ ఎం రాజేశ్వరి డిప్యూటీ కలెక్టర్ జీ శ్రీలత కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అరుణ మరియు సిబ్బందికి తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు ఆధ్వర్యంలో అధికారులకు పుష్పగుచ్చాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.గ్రామ రెవెన్యూ వ్యవస్థ పటిష్టతకు సహకరించిన కలెక్టర్ ముజామిల్ ఖాన్ అదనపు కలెక్టర్ కు డిఆర్ఓ ఏవో కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్ర నాయకులు ధరావత్ భాస్కర్ జానీమియా రాజారత్నం వజ్జ రామారావు చర్ల శ్రీనివాసరావు వాంకుడోత్ వెంకన్న బంక భాస్కర్ అంగోత్ ఉపేందర్ శాంతరావు జాడి నర్సింహారావు కామళ్ళ రవితేజ పల్లి శ్రీకాంత్ కొంపల్లి రాజా గంపల నరేష్ భద్రం జనార్దన్ ఆనందరావు తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

# కలెక్టర్ ప్రావిణ్యకు శుభాకాంక్షలు తెలిపిన తహసీల్దార్లు



**వరంగల్, అక్షిత బ్యూరో:**

నూతన సంవత్సరం 2025 సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్యకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ జ్ఞాపికను అందజేసిన హనుమకొండ జిల్లా నడికుడా మండల తహసిల్దార్ గుండాల నాగరాజు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ తాను పేర్కొన్న విషయాలన్నీ కష్టపడి జీవితంలో పైకి వచ్చిన వారందరికీ ప్రజాసేవలో భాగమైతున్న ఉద్యోగస్తులు అందరికీ వర్తిస్తాయని ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తు చేశారు.అభిమానం తో చక్కని వాక్యాలు రాసిన తహసిల్దార్ నాగరాజు ను కలక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో శాయంపేట మండల తహసిల్దార్ కాలువల సత్యనారాయణ జిల్లా బాలల సంరక్షణ అధికారి కళాశ్రీ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# సత్యనారాయణ స్వామి వ్రత కార్యక్రమంలో పాల్గొన్న జగదీశ్వర్ గౌడ్...



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

మియాపూర్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాచమల్ల కృష్ణ పటేల్ ఇంట్లో గురువారం జరిపిన శ్రీ సత్యనారాయణ వ్రతం కు హాజరై వ్రత కార్యక్రమం అనంతరం తీర్థ ప్రసాదాలు తీసుకుని స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్న శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ .ఈ కార్యక్రమంలో రాచమల్ల ఓంప్రకాష్ గౌడ్, మియాపూర్ 108 డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు తాంద్ర రాంచందర్ గౌడ్, నరేందర్ గౌడ్, అశోక్ గౌడ్,సురేంద్ర గౌడ్, మన్నె విజయ్ ముధిరాజ్, కాళయ్య ముధిరాజ్ తది తరులు పాల్గొనారు.

# జిల్లా కలెక్టరును కలిసిన ఎంపీజే బృందం



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎంపిజే )నాయకులు జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసిమ్ నేతృత్వం లో ఖమ్మం జిల్లా కలెక్టరు ముజమ్మిల్ ఖాన్ ని సమీకృత జిల్లా కార్యాలయాల



సముదాయం భవనం లో కలిసారు.ఈ సందర్భంగా ఎంపీజే నాయకులు కలెక్టరు కి శుభాకాంక్షలు తెలిపి నూతన సంవత్సర క్యాలండర్ -2025 అందచేశారు. కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఎంపిజే సేవా కార్యక్రమాలను అభినందించారు. అనంతరం ఎంపిజే నాయకులు జాయింట్ కలెక్టర్ శ్రీనివాస రెడ్డి డిఇవో సోమశేఖర శర్మ జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి కస్తాల సత్యనారాయణ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి ఎంపిజే క్యాలండర్ లను అందచేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీజే జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసిం కార్యదర్శి బి సతీష్ కోశాధికారి ఎండి హకీమ్ సభ్యులు టి పంతులు ఎండి అయూబ్ ఖాన్ జానీ తదితరులు పాల్గొన్నారు.

# సత్యనారాయణ వ్రత కార్యక్రమం లో పాల్గొన్న పలువురు నేతలు..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి**

శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని మియాపూర్ వాస్తవ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు , సంఘ సేవకులు రాచమల్ల కృష్ణపటేల్ తన స్వగృహంలో గురువారం రోజు సత్యనారాయణ స్వామి వ్రతం పూజ కార్యక్రమం ను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యలమంచి ఉదయ్ కిరణ్, తాంద్ర రాంచందర్ గౌడ్, బండారు మహేందర్ ముదిరాజ్, విజయ్ ముదిరాజ్, శ్రీనివాస్ ముదిరాజ్, వినోద్ లు స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# ఎంపీ రఘువీర్‌కు శుభాకాంక్షలు.

**నిడమనూరు, అక్షిత ప్రతినిధి :**

నల్గొండ పార్లమెంట్ సభ్యుడు కుందూరు రఘువీర్ రెడ్డి జన్మదినం సందర్భంగా నిడమనూరు మండల కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్ లోని ఆయన నివాసం లో గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు .. పూల బొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు



తెలిపిన వారిలో కాంగ్రెస్ నాయకులు కొండా శ్రీనివాస్ రెడ్డి, పగిళ్ల శివ, షేక్ అజ్మత్ లు వున్నారు

# మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన రావెళ్ల కృష్ణారావు



**కోదాడ అక్షిత ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డికి కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి, శాలువాతో, పుష్పగుచ్చంతో సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం గత పాలకుల వల్ల పది సంవత్సరాలుగా అభివృద్ధి కుంటుపడిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఒక్క సంవత్సరంలో అభివృద్ధి పదంలో ముందుకు సాగుతుందని, యువత ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి గడపకు తీసుకుపోవాలని సూచించారు. కోదాడ నియోజకవర్గంలో సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్న రావెళ్ల కృష్ణారావు ను అభినందించారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకుపోవాలని సూచించారు. జరుగుతున్న అభివృద్ధిని ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ నూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

# రాష్ట్ర ప్రభుత్వ ఋణమాఫీ సాగదీత ఇంకెన్నాళ్ళు

### రుణమాఫీ కోసం ఎదురు చూస్తున్న లక్షల మంది తెలంగాణ రైతులు

### ఐదో విడత రుణమాఫీ ఉన్నదా లేదా

### రెండు లక్షలరూపాయల పైన తీసుకున్న వారి రుణాలు మాఫీ చేస్తారా లేదా

### రుణమాఫీ విషయంలో మంత్రులు తలో మాట మాట్లాడటం రైతులను చులకన చేయడమే

### సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు

**గరిడేపల్లి అక్షిత ప్రతినిధి.**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఒకటైన రుణమాఫీ నేటికీ పూర్తి కాకపోవడం రైతాంగం పట్ల ఈ ప్రభుత్వానికి వున్న నిర్లక్ష్యం కు నిదర్శనం అని సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం రోజు గరిడేపల్లి మండల కేంద్రం లో ఆయన విలేకరుల తో మాట్లాడుతూ, రాష్ట్రంలో రుణమాఫీ కాక లక్షల మంది రైతులు, రుణమాఫీ కోసం బ్యాంకుల చుట్టూ, వ్యవసాయ శాఖ కార్యాలయాల చుట్టూ, చెప్పులు అరిగేలా తిరుగుతూ ఉంటే, తాము ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ చేయాలానే సోయి ఈ రాష్ట్ర ప్రభుత్వానికి లేకపోవడం విచారకరం అని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15 నాటికే ఋణమాఫీ పూర్తి చేస్తామని ప్రకటించి నేటికి కూడా పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయలేదని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులందరిని బ్యాంకులలో రుణాలు తీసుకోండి, మేము అధికారం లోకి రాగానే రెండు లక్షల ఋణం వరకు మాఫీ చేస్తామని నమ్మబలికి, నేడు అధికారం లోకి వచ్చి రెండో సంవత్సరం అవుచున్నా ఒకరి ఋణం మాపి అయితే ఒకరిది కాలేదని, అయినా కూడా కొంతమంది మంత్రులు రుణమాఫీ పూర్తి అయిందని ప్రకటనలు చేయటం సిగ్గు చేటని ఆయన అన్నారు. రెండు లక్షలు పైబడి ఋణం తీసుకున్న రైతులు వారు పై పైసలు వారి ఖాతాలలో బ్యాంకులలో చెల్లిస్తే వెంటనే వారి అకౌంట్ లలో రెండు లక్షలు జమ చేస్తామన్న ముఖ్యమంత్రి మాటలు నేటికీ రాష్ట్రంలో ఏ బ్యాంకులో అమలు కాలేదని, రైతులు బ్యాంకులలో పైసలు చెల్లించి నెలలు గడుస్తున్నా, వారి అకౌంట్లలో పైసలు జమ కాలేదని ఆయన అన్నారు. ప్రభుత్వానికి ఐదో విడత రుణమాఫీ ఆలోచన ఉన్నదా లేదా? రుణమాఫీ ని ఇంతటితో ముగించి చేతులు దులుపుకుంటారా అనేది కూడా స్పష్టంగా చెప్పితే, రైతులు కూడా తమ ఖర్మ ఇంతే అనుకోని, ప్రభుత్వానికి ఒక దండం పెట్టి, బ్యాంకులలో తాము తీసుకున్న రుణాలను చెల్లించి, కొత్తగా రుణాలు తీసుకుంటారని ఆయన అన్నారు. గత తెరాస ప్రభుత్వం కూడా ఇదే విదంగా రైతులను మభ్య పెట్టటం వలన, బ్యాంకులలో తాము తీసుకున్న వ్యవసాయ రుణాలకు వడ్డీకి, వడ్డీ పెరిగి కట్టలేక రైతులు మొండి బకాయిదారులైనారని, ఈ ప్రభుత్వమైన ఆ విదంగా చేయకుండా వెంటనే స్పష్టత ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వానికి రుణమాఫీ చేయాలనే చిత్తశుద్ధి ఉండి, ప్రస్తుతం ప్రభుత్వం వద్ద పైసలు లేకుంటే ఎప్పుడు జమ చేస్తారో నమ్మకం గా చెప్పి, రైతులలో గందరగోళం లేకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం లేదా అని ఆయన ప్రభుత్వ పెద్దలను, అధికారులను ప్రశ్నించారు. అందరికి అన్నం పెట్టే రైతులను నమ్మించి మోసం చేయటం ప్రభుత్వానికి మంచిది కాదని, ఎన్నికల్లో తాను ఇచ్చిన మాట ప్రకారం రైతులందరి రుణాలను మాఫీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# పోలీస్ మహెూన్నత సేవ పథకం సాధించిన పీవీఎస్ కుమార్ గుప్త

**వరంగల్, అక్షిత బ్యూరో:**



పివీఎస్ కుమార్ గుప్తకు రాష్ట్ర పోలీస్ మహెూన్నత సేవా పథకం వరించింది 1991 బ్యాచ్ కు చెందిన గుప్తా 34 ఏళ్ల తన ఉద్యోగ ధర్మంలో అనేక సేవా పథకాలు పొందాడు 2002లో ఉగాది సేవా పథకం 2018లో ఉత్తమ సేవా పథకం 2025 నూతన సంవత్సరం సందర్భంగా పోలీసు మహెూన్నత సేవా పథకం పొందినట్లు గుప్త తెలిపారు 2016 నుంచి 18 వరకు మహబూబాద్ జిల్లాలో తన సేవలు కొనసాగించారు 2022, 23 సంవత్సరంలో కొత్తగూడెం భద్రాచలంలో పనిచేశారు. ప్రస్తుతం వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో తన సేవలు కొనసాగిస్తూ 2025 పోలీస్ మహెూన్నత సేవ పథకానికి ఎంపికైనట్లు తెలిపినారు తన సేవలో భాగంగా ఉత్తమ ప్రశంసలు పొందిన పివిఎస్ గుప్తను పలువురు పోలీస్ అధికారులు బంధువులు స్నేహితులు అభినందించారు.

# వలి ఆర్ట్స్ స్టూడియో గిఫ్ట్స్‌ను ప్రారంభించిన తుంబూరి దయాకర్ రెడ్డి

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరంలోని పాత మున్సిపాలిటీ కార్యాలయం పక్కన షాదీఖానా ఎదురుగా వలి ఆర్ట్ స్టూడియో గిఫ్ట్స్ ను బుధవారం మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయం ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార్ - ముక్తార్ పాషా లు ప్రారంభించారు.ఈ సందర్భంగా వలి ఆర్ట్స్ స్టూడియోస్ నిర్వాహకులు షేక్ వలీయుద్దీన్ ను అభినందించారు.ఈ సందర్భంగా వలియుద్దీన్ మాట్లాడుతూ వలి ఆర్ట్స్ స్టూడియో గిఫ్ట్స్ స్టూడియోలో ఫోటోలు స్టీల్ లెటర్స్ తయారు చేయబడును గ్రేడ్ రాళ్లపై పేర్లు బొమ్మలు మరియు కప్ టీ షర్టులపై ఫోటోలు ప్రింట్ చేయబడని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ అనస్థీషియా వైద్యులు డాక్టర్ ముక్కపాటి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# కోదాడ నియోజకవర్గబీప్రజలు నూతన సంవత్సరంలో సుభిక్షంగా ఉండాలి

**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడనియోజకవర్గ ప్రజలు నూతన సంవత్సరంలో పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు పట్టణ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త సంవత్సరంలో మరిన్ని సంక్షేమ పథకాలను ప్రజలకు అందించనున్నట్లు వారు తెలిపారు. అనంతరం పట్టణ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు నెమ్మది దేవమని వేమూరి విద్యాసాగర్ పుష్పగుచ్చం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

# ఆలయాలు సామూహిక జీవన నిలయాలు

## సంపాదకీయం...

**రాష్ట్ర రాజకీయాలను మతోన్మాదం చుట్టూ తిప్పేందుకు గత రెండు సంవత్సరాలుగా వేగంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. గత ఎన్నికలకు ముందు నుండే విగ్రహాల ధ్వంసం, రథాల దహనం, దేవాలయాల కూల్చివేత సంఘటనలు అనేకం జరిగాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అధికారంలో బిజెపి భాగస్వామ్యం కావడంతో ఈ ప్రయత్నాలు మరింత ముమ్మరం అయ్యాయి. తిరుపతి లడ్డూ వివాదం రాష్ట్రంలోనే కాక దేశంలోనూ, ప్రపంచంలోని భారతీయుల్లోనూ తీవ్ర చర్చకు దారితీసింది. లడ్డు కల్తీ గురించి జరిగిన వాదప్రతి వాదనల్లో నుండే సనాతన ధర్మం, హిందూ ఆలయాల పరిరక్షణ లాంటి అంశాలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లేవనెత్తారు. తానే హిందూ మత పరిరక్షకుడుగా వేషం వేయడమేకాక, ప్రాయశ్చితం పేరుతో కనకదుర్గమ్మ గుడి మెట్లను శభ్రం చేయడం, తిరుమలకు కాలినడకన వెళ్లడం లాంటి వాటితో రాష్ట్రంలో మత రాజకీయాలను నడిపారు.**



తాను చేయాల్సిన పనులన్నీ కొత్త స్వాములు తలకెత్తుకున్నందుకు ఆనందిస్తున్న హిందూ మత సంస్థలు ఇందులో తాము వెనకబడకూడదనుకున్నాయేమో దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి కల్పించాలని జనవరి 5న విజయవాడలో భారీ ప్రదర్శన చేయడానికి సిద్ధమయ్యారు. ఇవన్నీ దేనికది విడివిడిగా జరుగుతున్న సంఘటనలు అనుకుంటే పొరపాటు. వీటన్నింటి వెనుక వున్న శక్తులు, వారి దీర్ఘకాలిక లక్ష్య సాధనలో భాగంగానే ఇవి జరుగుతున్నాయి. తెలుగు ప్రజల జీవనంలో భాగమైన సమైక్యజీవన విధానాన్ని దెబ్బతీసి, మతం, దైవం చాటున మతోన్మాద భావాలను విస్తరింపచేసి రాష్ట్రంలో అధికారాన్ని కబ్జా చేయడం ఈ శక్తుల అంతిమ లక్ష్యం. అందులో ఒక ఎత్తుగడ దేవాలయాల స్వయంప్రతిపత్తి నినాదం. చట్టాల నుండి దేవాలయాలకు స్వయంప్రతిపత్తి కావాలట! చర్చి, మసీదుల్లో లేని ప్రభుత్వ జోక్యం దేవాలయాల్లో ఎందుకు? దేవాలయాకు వస్తున్న హిందువుల సొమ్ము ఎక్కడెక్కడో ఖర్చు పెట్టడమేమిటి? అంటూ ప్రజలను నమ్మించేందుకు వంచనతో కూడిన వాదనలు చేస్తున్నారు. వీరికి ఏలేవారి అండదండలు పుష్కలంగా వుండడంతో మీడియా, ఇతర మార్గాల్లో సులభంగా ప్రజల మెదళ్ళలోకి ఎక్కిస్తున్నారు. ఈ పన్నాగాన్ని నివారించకపోతే ఆంధ్రావని మరో మతోన్మాద నిలయంగా మారే ప్రమాదం ఉంది.ఆలయమంటే సామూహిక సంఘ స్థలమని 1951లో కంచికామకోటి పీఠం పరమాచార్య శ్రీచంద్రశేఖరేంద్ర సరస్వతి ఒక ఇంటర్వ్యూలో వివరించారు. ఆయన మరింత వివరంగా చెబుతూ 'మన దేవాలయాలు ధ్యానం కోసం లేదా సామూహిక పూజల కోసం మాత్రమే కాదు. ఇల్లు, ఆహారం, వస్త్రాలు, ఆభరణాలు, సంగీతం, నృత్యం మొదలైన జీవిత విధానాలను సామూహికంగా నివేదించే స్థలమ'న్నారు. అందుకనే దేవాలయాలు సమిష్టి జీవన విధాన గుర్తులు. భారతదేశం అనాదిగా దేవాలయాల భూమిగా కీర్తించబడింది. మొత్తం సృష్టిని పరమాత్మ అవతారంగా భావించి, రోజువారీ జీవితంలో ఆత్మ (మనిషి) పడుతున్న బాధలు, ఎదుర్కొంటున్న కష్టాలను, సాధించాలనుకుంటున్న కోర్కెలను పరమాత్మ (శక్తి)కు చెప్పుకునే నిలయాలుగా దేవాలయాలను భక్తులు భావిస్తున్నారు. ఈ ఆలయాలు ప్రతి ఒక్కరినీ పవిత్రం చేస్తాయని, ఆ పరమాత్మ అన్ని జీవుల పట్ల అనంతమైన ప్రేమను, దయను కలిగి వుంటాడని విశ్వసిస్తున్న ప్రజలు ఆలయ విగ్రహాన్ని దర్శించడం, పూజలు చేయడం జరుగుతుంది. అయితే గొప్ప తీర్థ క్షేత్రాలుగా వున్న ఆలయాలన్నీ ప్రకృతి సహజ సంపదగా ఉన్న నదులు, పర్వతాలు, అడవుల్లో ఉండడం ద్వారా మనిషికి, ప్రకృతికి వున్న జీవన సంబంధాన్ని చాటిచెబుతున్నాయి. జంతువుల నుండి వేరుపడిన మనిషి ప్రకృతిలో తనకంటే బలమైన గాలి, నీరు, నిప్పు, వెలుతురు, చీకటి ఇలా అనేకం తెలుసుకునే క్రమంలో వాటిని ఆదరించడం ప్రారంభించాడు. ప్రకృతి శక్తులను అతీత శక్తులుగా భావించి వీటిని అదుపులో తెచ్చుకోవడం కోసం మంత్రాలు, క్రతువులు, పూజలు చేశారు. తమ జీవనానికి వేట ప్రధాన ఆధారం కనుక తాము పూజించే శక్తిమూర్తులకు వేట ఆయుధాలను జత చేసి పూజించారు. క్రమంగా రాజ్యాలు ఏర్పడడంతో ఘర్షణలు, యుద్ధాలు పెరిగాయి. ఆ క్రమంలో యుద్ధ ఆయుధాలను కలిగిన దేవతా విగ్రహాలు ఏర్పడ్డాయి. రాజులు తమ పాలన గుర్తుగా, యుద్ధ విజయ చిహ్నంగా భారీ ఆలయాలు నిర్మించారు. ఈ ఆలయాల్లో పూజలు, క్రతువులు నిర్వహించడానికి పౌరోహితులు, వారికి సేవలందించడానికి ఆయగాళ్ళు (పోషకులు), వీరందరిని పోషించడానికి మాన్యాలు (భూములు) అవసరం ఏర్పడింది. దేవాలయాలతోపాటు పూజా పద్ధతులు, మతాచారాలు, పండుగలు, ఉత్సవాల లాంటి సామూహిక జీవన వ్యవస్థ ఏర్పడింది. రాజుల పోషణతో నిర్వహించబడే దేవాలయాలు ప్రముఖ క్షేత్రాలుగా వర్ధిల్లాయి. సమాజం ఉమ్మడిగా సృష్టించిన అద్భుత పరిజ్ఞానంలో ఎక్కువ భాగం ఈ దేవాలయాల నిర్మాణంలో, రాజుల భవంతులు, కోటల నిర్మాణంలో ఉపయోగించ బడింది. క్రమంగా హిందూ మతంలో శైవులు, వైష్ణవుల లాంటి అనేక ఉపశాఖలు తమ ఆధిపత్యపోరు రాజుల మధ్య యుద్ధాలుగా, ఆ సందర్భంగా ఆలయాల నిర్మాణం, విధ్వంసం యథేచ్ఛగా సాగాయి. కీర్తిగాంచిన దేవాలయాలు సంపద నిలయాలుగా మారడంతో దండయాత్ర చేసినవారు ఇక్కడ నిల్వ వున్న బంగారు, వెండితో పాటు, విలువైన విగ్రహాలను దొంగలించుకు పోయేవారు. ఆ సందర్భంలో దేవాలయాలు, విగ్రహాల విధ్వంసమూ సాగింది.బ్రిటీష్‌వారు వచ్చిన తర్వాత భూస్వామ్య రాజరికపు వ్యవస్థ బలహీన పడడంతో ఈ ఆలయాల నిర్వహణ ఎవరు చేయాలనే సమస్య వచ్చింది. 1820లో బ్రిటీష్ ప్రభుత్వం మద్రాసు ప్రెసిడెన్సీలోని వివిధ జిల్లాల్లోని కలెక్టర్లను వారి జిల్లాల్లోని మతపరమైన సంస్థల సంఖ్య మరియు వాటి స్థితిగతులపై నివేదించమని కోరినప్పుడు, ప్రెసిడెన్సీలోని ఇరవై జిల్లాల్లో లక్షకు పైగా దేవాలయాలు, ఛత్రాలు, గణితాలు వున్నట్లు, 3 జిల్లాల్లో దాదాపు 300 నుండి 400 వరకు ప్రధాన ఆలయాలు ఉన్నట్లు నివేదించబడిందని ప్రముఖ పరిశోధకులు శ్రీనివాస్ తన పరిశోధనా గ్రంథం 'హిందూ దేవాలయాలు, వాటి భావన, చరిత్ర, వారసత్వం'లో పేర్కొన్నారు. హిందూ దేవాలయాల నిర్వహణను బ్రిటీష్ ప్రభుత్వం చేపట్టి, చట్టాలను రూపొందించింది. 1833 నాటికి మద్రాసు ప్రెసిడెన్సీలో 7,600 దేవాలయాలను ఈ చట్టాల ద్వారా ప్రభుత్వం నేరుగా నిర్వహించింది. అప్పటి వరకు రాజుల స్వంత ఆస్తిగా వున్న దేవాలయాలు ఇలా ప్రభుత్వ చట్టాల పరిధిలోకి వచ్చాయి. స్వాతంత్ర్యానంతరం సహజంగానే దేవాలయ నిర్వహణ ప్రజాస్వామ్య ప్రభుత్వం చేపట్టింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 25(1) మత స్వేచ్ఛను ఇస్తుంది. అలాగే ఆర్టికల్ 25(2) మత వ్యవహారాల్లో ప్రభుత్వం జోక్యం చేసుకుని చట్టాలు చేసే లేదా మతపరమైన సంస్థలను నియంత్రించే విధానం గురించి చెబుతుంది. షెడ్యూల్ 7లోని జాబితా మూడులో 28వ భాగం 'కేంద్రం మరియు రాష్ట్ర శాసనసభలు రెండింటికి ధార్మిక సంస్థలు, స్వచ్ఛంద సంస్థలపై చట్టం చేయడానికి అధికారం ఇచ్చింది.

# నాంపల్లి తాసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

## ధరణి పోర్టల్ పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలి

**నాంపల్లి, అక్షిత న్యూస్:**

నాంపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని గురువారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మికంగా తనిఖీ చేసి ధరణి పోర్టల్ లో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను పరిశీలించారు.టి ఎం -33 మాడ్యూల్ లో ఉన్న పార్టిషన్ సక్సేషన్ తదితర భూములకు సంబంధించిన అన్ని కేసులను వేగవంతం చేసి పరిష్కరించాలని చెప్పారు. ముఖ్యంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే వాటికి ఆర్ఐ సర్వేయర్లు దరఖాస్తుదారునితో పాటు క్షేత్రస్థాయికి వెళ్లి జియో కో-ఆర్డినేట్స్ తో సహా వివరాలను సమర్పించి త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ ను ఆదేశించారు. ఎంపీడీవోతో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల సర్వే నాణ్యతగా ఉండేలా చూడాలని ఆదేశించారు. అదేవిధంగా భూమి సమస్యల పరిష్కారానికై తహసిల్దార్ కార్యాలయానికి వచ్చిన టిపి గౌరవరం రైతులు ఎల్లూరు నారాయణరెడ్డి ఎల్లురి వెంకటరెడ్డి లతో మాట్లాడి వారికి



సంబంధించిన భూ సమస్యల దరఖాస్తులను స్వీకరించారు. అంతేకాక కొన్ని దరఖాస్తుల పరిష్కారం పై ఆర్డీవోతో ఫోన్లో మాట్లాడి తక్షణ పరిష్కారం సూచించారు. కలెక్టర్ తో పాటు నాంపల్లితహసిల్దార్ జి. దేవ సింగ్, ఎంపీడీవో స్వర్ణకుమారి, సిబ్బంది ఉన్నారు.

# సివిల్ సప్లయిస్ కార్మికులకు స్వీపర్లకు పది లక్షల ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలి

## - యూనియన్ అధ్యక్షులు కృష్ణయ్య

**నాంపల్లి, అక్షిత న్యూస్:**

మండల కేంద్రంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం సివిల్ సప్లయిస్ హమాలీలు నిరవధిక సమ్మె నిర్వహించారు.ఈ సందర్భంగా మండల సివిల్ సప్లై హమాలీ యూనియన్ అధ్యక్షుడు కృష్ణయ్య మాట్లాడుతూ క్వింటాకు 20 రూపాయల నుండి 29 రూపాయలకు పెరిగిన రేట్లు జనవరి1, 2025 నుండి అమలు చేస్తూ ఏరియర్స్ తో కలిపి చెల్లించాలన్నారు. హమాలి కార్మికులకు స్వీపర్లకు పది లక్షల



రూపాయల ఆరోగ్య బీమా సౌకర్యం అమలు చేయాలి సివిల్ సప్లయిస్ హామాలీలు రాష్ట్ర కమిషనర్ తో కుదిరిన రేట్ల ఒప్పందం జీవోను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లు పరిష్కరించే వరకు సమ్మె విరమించే ప్రసక్తి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో రఘు ,శ్రీను ,లింగస్వామి, గిరి, ఆనంద్, శివ ,సైదులు ,రాజు , అయోధ్య, విజయ్, తదితరులు సమ్మెలో పాల్గొన్నారు.

# జాగృతి హాస్పిటల్ నెఫ్రో ప్లస్ డయాలసిస్ సెంటర్ ప్రారంభం

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరంలోని నెహ్రూ నగర్ లో జాగృతి హాస్పిటల్ కు అనుసంధానంగా నెఫ్రో ప్లస్ డయాలసిస్ సెంటర్ ను డిసి హెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్ ప్రారంభించారు. ఈ డయాలసిస్ సెంటర్ లో కిడ్నీ సంబంధిత రోగులకు ఆరోగ్యశ్రీ ద్వారా కార్పొరేట్ స్థాయిలో పూర్తిగా ఉచితంగా చికిత్స అందించబడుతుందని అంతేకాకుండా ఈహెచ్ఎస్ మరియు సీఎంసిఓ సౌకర్యం ద్వారా చికిత్సలు అందించబడుతుందని నెఫ్రో ప్లస్ డయాలసిస్ సెంటర్ నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో డయాలసిస్ సెంటర్ ఇన్చార్జ్ వి మోహన్ మేనేజర్ దుర్గారావు ఫుడ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కార్పొరేటర్ క్లైమెంట్ మాజీ కార్పొరేటర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు వడ్డేబోయిన నరసింహారావు దాసరి పూర్ణ వినయ్ శ్రీను హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# దీప్తి జువాంజిని వరించిన అర్జున అవార్డు

## పారిస్ట ఒలంపిక్స్‌లో బ్రాంజ్ మెడల్ కైవసం

**హైదరాబాద్, అక్షిత బ్యూరో :**

తెలంగాణ అమ్మాయి దీప్తి జువాంజికి అర్జున అవార్డ్ వరించింది. దీప్తితో పాటు మరో తెలుగు యువతి అర్జున అవార్డుకు ఎంపిక అయ్యింది. విశాఖకు చెందిన అథ్లెట్ జ్యోతి యర్రాజి కూడా అర్జున అవార్డ్‌కు ఎంపికయ్యింది. వరంగల్ జిల్లా కల్లెడ గ్రామానికి చెందిన దీప్తి.. 2024లో పారిస్ వేదికగా జరుగిన పారాలింపిక్స్‌లో బ్రాంజ్ మెడల్ దక్కించుకున్న విషయం తెలిసిందే. 400 మీటర్ల టీ20 విభాగం ఫైనల్స్‌లో 55.82 సెకన్‌లలో రేస్‌ని కంప్లీట్ చేసి తెలంగాణ యువతి కాంస్య పతకం కొల్లగొట్టింది. తద్వారా పారాలింపిక్స్‌లో ఇంటలెక్చువల్ ఇంపెయిర్మెంట్ విభాగంలో భారత్‌కు తొలి ఒలంపిక్ మెడల్ సాధించిన అ÷-లథెట్‌గా దీప్తి దీప్తి జివాంజి రికార్డ్ క్రియేట్ చేసింది. దీనికి ముందు జపాన్?లో జరిగిన వరల్డ్ పారా అ÷-లథెటిక్స్ ఛాంపియన్షిప్‌లోను 400ల మీటర్ల రేస్‌ను 55.07 సెకన్లలో పూర్తి చేసి దీప్తి సరికొత్త చరిత్ర సృష్టించింది. చిన్నప్పటి నుంచి మానసిక ఎదుగుదల సమస్యతో ఇబ్బంది పడ్డ దీప్తి.. ఖమ్మం డిస్ట్రిక్ అ÷-లథెటిక్ మీట్?లో కోచ్ నాగపూరి రమేష్ కంట్లో పడింది. దీప్తి అద్భుత టాలెంట్‌ను గుర్తించిన కోచ్ రమేష్.. ఆమెను హైదరాబాద్‌కి తీసుకొచ్చారు. భారత బ్యాడ్మింటన్ దిగ్గజం పు÷-లలెల గోపిచంద్ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం అందించి ట్రైయినింగ్ ఇప్పించారు. హైదరాబాద్‌లో మెరుగులు దిద్దుకున్న దీప్తి తన సత్తా ఏంటో ప్రపంచానికి చూపించింది. పారిస్ పారాలింపిక్స్?లో మెడల్ గెలవడం ద్వారా దీప్తి పేరు తెలంగాణతో పాటు యావత్ దేశవ్యాప్తంగా మోరు మోగిపోయింది. ఈ నేపథ్యంలోనే విశ్వ క్రీడల్లో పతకం సాధించి దేశ జెండాను ప్రపంచ వేదికలపై రెపరెపలాడించిన దీప్తిని కేంద్రం అర్జున అవార్డుతో సత్కరించింది.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# ఆట



# 450 కోట్ల రూపాయల భారీ స్కాం..

## శుభ్‌మన్ గిల్,మరో ముగ్గురు క్రికెటర్లకు సీఐడీ సమన్లు

**అక్షిత ప్రతినిధి :**

క్రికెట్ ప్రపంచంలో సంచలనం.. నలుగురు భారత క్రికెట్ ఆటగాళ్లకు గుజరాత్ రాష్ట్ర సీఐడీ క్రైం బ్రాంచ్ నోటీసులు పంపించింది. శుభమన్ గిల్, సాయి సుదర్శన్, రాహుల్ తెవాటియా, మోహిత్ శర్మ ఈ నోటీసులు అందుకున్నవారు. వీరికి నోటీసులు అందజేయడానికి కారణం 450 కోట్ల రూపాయల భారీ స్కాంలో వీరి పాత్ర ఉందని భావించటమే. భూపేంద్రసింగ్ అనే వ్యక్తి భారతదేశంలో పోంజీ స్కీమ్ నిర్వహణకు పేరుగాంచాడు. అతనికి బీజెడ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ అనే కంపెనీ ఉంది. గుజరాత్ రాష్ట్రంలో 2020 నుంచి 2024 మధ్య కాలంలో అతను 17 కార్యాలయాలను ప్రారంభించి, "లక్ష పెట్టుబడికి మూడు లక్షల లాభం" అని చెప్పి 11 వేల మందినుంచి 450 కోట్లు సేకరించాడు.అయితే ఆ తర్వాత కంపెనీలు మూసివేసి తప్పించుకున్నాడు. ఈ కేసులోనే నలుగురు క్రికెటర్లకు నోటీసులు జారీ చేశారు. ఈ కేసులో భూపేంద్రసింగ్ ను విచారించగా, నలుగురు క్రికెటర్లు ఈ స్కీమ్‌లో పెట్టుబడులు పెట్టినట్లు బయటపడింది. శుభ్ మన్ గిల్: రూ. 1.95 కోట్లు పెట్టుబడి పెట్టారు. మోహిత్ శర్మ: రూ. 50 లక్షలు పెట్టుబడి పెట్టారు. సాయి సుదర్శన్: రూ. 45 లక్షలు పెట్టారు. రాహుల్ తెవాటియా: సుమారు రూ. 1 కోటి పెట్టుబడి పెట్టినట్లు సమాచారం. గుజరాత్ సీఐడీ అధికారికంగా శుభ్ మన్ గిల్ పెట్టుబడి మొత్తాన్ని వెల్లడించగా, మిగతా క్రికెటర్ల వివరాలను ఇంకా ప్రకటించలేదు. ఈ స్కీమ్ కింద వసూలు చేసిన 450 కోట్ల రూపాయలతో భూపేంద్రసింగ్ ఇళ్లు, స్థలాలు, భూములను కొనుగోలు చేశారని పోలీసులు చెబుతున్నారు. క్రికెటర్లు ఈ స్కీమ్‌లో పెట్టుబడి పెట్టడంతో, అది ఒక ఆమోదయోగ్యమైన ప్రణాళికగా కనిపించి, మరింత మంది ఆ ఫిర్యాదులలో భాగమయ్యారని విచారణలో తేలింది. క్రికెటర్ల పేరు వాడుకొని ప్రజలను ఆకర్షించినట్లు పోలీసులు చెబుతున్నారు. భూపేంద్రసింగ్ కంపెనీలో పెట్టుబడి పెట్టిన ప్రజలు చివరికి మోసపోయి, పెట్టిన మొత్తాన్ని కూడా తిరిగి పొందలేకపోయారని అంటున్నారు. ప్రస్తుతం భూపేంద్రసింగ్ పోలీస్ కస్టడీలో ఉన్నాడు. అతని వద్ద నుంచి వచ్చిన సమాచారం ఆధారంగా నలుగురు క్రికెటర్లకు నోటీసులు పంపారు. శుభ్ మన్ గిల్ ప్రస్తుతం ఆస్ట్రేలియా టూర్‌లో ఉండగా, భారత్‌కు వచ్చిన వెంటనే విచారణకు హాజరవుతారని భావిస్తున్నారు.

# జస్‌ప్రీత్ బుమ్రా గురించి ఎంత చెప్పినా తక్కువే

## విరాట్, రోహిత్ రిటైరైనా నష్టం లేదు

### ఆసీస్ మాజీ కోచ్ డారెన్ లెమాన్ ఆసక్తికర వ్యాఖ్యలు

**అక్షిత ప్రతినిధి :**

భారత జట్టు ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్‌పై ప్రస్తుత పరిస్థితుల్లో భారీ ఒత్తిడి ఏర్పడింది. న్యూజిలాండ్‌తో స్వదేశంలో జరిగిన వైట్‌వాష్, ఆపై ఆసీస్‌తో బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో భారత జట్టు 1-2తో వెనకబడింది. తాజాగా మెల్‌బోర్న్‌లో జరిగిన నాలుగో టెస్టులో ఓటమి నేపథ్యంలో గంభీర్, విరాట్ కోహ్లి, రోహిత్ శర్మపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ఈ దెబ్బతో, గంభీర్‌ను కోచ్‌గా కొనసాగించడంపై కామెంట్లు వస్తున్నాయి.కొంతమంది తమకు అగ్ర ఆటగాళ్ల వీడ్కోలు అవసరమంటూ, గంభీర్‌ను ప్రధాన కోచ్‌గా కొనసాగించడం అనర్థమని వ్యాఖ్యానిస్తున్నారు.ఈ పరిస్థితుల్లో, ఆసీస్ మాజీ కోచ్ డారెన్ లెమన్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసాడు. "రాబోయే రోజుల్లో విరాట్, రోహిత్ ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారో చూడాలి. వారు జాతీయ జట్టుకు చాలా కాలం సేవలందించారు. వారు రిటైర్మెంట్ తీసుకున్నా, భారత క్రికెట్‌కు ఎలాంటి ఇబ్బంది లేదు. జట్టులో ఉన్న అద్భుతమైన యువ ఆటగాళ్లు భారత క్రికెట్‌ను ముందుకు తీసుకెళ్ళేందుకు సిద్ధంగా ఉన్నారు. ఈ క్రమంలో, యశస్వి జైస్వాల్ ఒక కొత్త ప్రతిభగా ఎదుగుతున్నాడు. అతడు మాతో పాటు ఉన్న ఆటగాళ్లలో అత్యుత్తమ ప్లేయర్. అతడి ఆట చాలా ఆసక్తికరంగా ఉందని చెప్పవచ్చు. అలాగే, హ్యారీ బ్రూక్ కూడా అద్భుత ఆటగాడు. జైస్వాల్ మెల్‌బోర్న్‌లో ప్రదర్శించిన ఆట చాలా శక్తివంతంగా ఉంది. పెర్త్‌లోనూ అతడు భారీ శతకం సాధించాడు. ఈ పర్యటనలో అతడు అసాధారణ ప్రదర్శన చూపించాడు. "జస్‌ప్రీత్ బుమ్రా గురించి ఎంత చెప్పినా తక్కువే. రోహిత్ కెరీర్ ముగిసిన తర్వాత భారత జట్టుకు సారథిగా బుమ్రానే ముందు ఉన్నాడు. పెర్త్‌లో అతడి సారథ్యం, బౌలింగ్ ప్రతిభ బాగా కనపడ్డాయి. ఈతరంలో వసీమ్ అక్రమ్, మెక్‌గ్రాత్ వంటి గొప్ప బౌలర్లను చూస్తే, బుమ్రా కూడా ఒక్కో సిరీస్‌లో గట్టి ప్రభావం చూపిస్తున్నాడు.

# రోహిత్ శర్మ రిటైరైతే అస్సలు షాక్ అవ్వను

## భారత్ మాజీ కోచ్, మాజీ క్రికెటర్, కమెంటెటర్ రవి శాస్త్రి

**అక్షిత ప్రతినిధి :**

గత కొన్ని రోజులుగా రోహిత్ శర్మ రిటైర్మెంట్ పై ఊహాగానాలు కొనసాగుతోన్నాయి. ముఖ్యంగా అతడు టెస్ట్ క్రికెట్ నుంచి తప్పుకుంటాడని ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం ఆస్ట్రేలియాలో జరుగుతున్న బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో రోహిత్ ఘోరంగా విఫలమయ్యారు. ఐదు ఇన్నింగ్స్‌లలో నాలుగు సింగిల్ డిజిట్ స్కోర్‌లను నమోదు చేశాడు. ఐదు ఇన్నింగ్స్‌ల్లో 6.2 సగటుతో కేవలం 31 పరుగులు మాత్రమే చేశాడు. దీంతో అతన్ని జట్టు నుంచి తప్పించాలని డిమాండ్లు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో టెస్ట్ క్రికెట్ రోహిత్ వీడ్కోలు పలికే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. గురువారం ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ ప్రెస్ కాన్ఫరెన్స్ తర్వాత రోహిత్



రిటైర్మెంట్ ఊహాగానాలు మరింత తీవ్రమయ్యాయి. ఐదో టెస్ట్ కోసం రెగ్యులర్ కెప్టెన్ ప్లేయింగ్ 11లో కనిపిస్తాడో లేదో నిర్ధారించడానికి గంభీర్ నిరాకరించాడు. తాజాగా రోహిత్ ఆటపై భారత్ మాజీ కోచ్, మాజీ క్రికెటర్, కమెంటెటర్ రవి శాస్త్రి స్పందించారు. అతని కష్టాలు కొనసాగితే రోహిత్ కెరీర్ త్వరగా ముగియవచ్చని పేర్కొన్నాడు. పెర్త్‌లో జరిగిన ఓపెనింగ్ టెస్ట్‌కు భారత కెప్టెన్ దూరమయ్యాడు. కానీ అతను లేకుండానే జట్టు విజయం సాధించగలిగిందని గుర్తు చేశాడు. "అతను తన కెరీర్‌పై కాల్ తీసుకుంటాడు. అయితే అతనేమి యువకుడు కాదు. రోహిత్ శర్మ రిటైరైతే అస్సలు షాక్ అవ్వను" అని శాస్త్రి పేర్కొన్నాడు. చాలా మంది యువ ఆటగాళ్లు ఉన్నారని చెప్పాడు. నాణ్యమైన ఆటగాడు శుభ్‌మన్ గిల్ ఉన్నాడు. కానీ అతను ఆడలేదు. అతను బెంచ్ మీద కూర్చుని ఏమి చేస్తున్నాడు అని ప్రశ్నించాడు. సిడ్నీలో జనవరి 3 నుంచి ఐదో టెస్ట్ ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్ ఆడే భారత జట్టులో కీలక మార్పులు చేసే అవకాశం కనిపిస్తోంది. తుది జట్టులో రోహిత్ శర్మ, రిషబ్ పంత్ ఆడడంపై సందిగ్ధత కొనసాగుతోంది.

# కస్టమర్లను ఆకట్టుకునేందుకు.. ఈవీలపై రాయితీల వర్షం

## టాటా, మహీంద్రా, హీరో, ఏథర్ వాహనాలు చౌక

## పాపులర్ మాడళ్లపై రూ.3 లక్షల వరకు డిస్కౌంట్లు

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

విద్యుత్తు ఆధారిత వాహన (ఈవీ) ధరలు దిగొస్తున్నాయి. మార్కెట్‌లోని టాప్ కంపెనీలు తమ పాపులర్ మాడళ్లపై భారీ రాయితీలను ప్రకటించాయి. టాటా, మహీంద్రా, హీరో, ఏథర్ సంస్థలు ఆయా ఈవీలపై ఏకంగా రూ.3 లక్షలదాకా రేట్లను తగ్గించడం విశేషం. డిస్కౌంట్లున్న ఈవీల్లో కార్లు, బైకులు కూడా ఉండటం గమనార్హం. సంప్రదాయ ఇంధన (పెట్రోల్ లేదా డీజిల్) ఆధారిత వాహనాలు కాలుష్యానికి దారి తీస్తున్న నేపథ్యంలో అటు వాహనదారులు, ఇటు ప్రభుత్వాలు ఈవీల కొనుగోళ్లను ప్రోత్సహిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే గత కొన్నేండ్లుగా ఆటో అమ్మకాల్లో ఈవీల వాటా సైతం పెరిగింది. అయినప్పటికీ ఈవీలపై తయారీదారులు పెద్ద ఎత్తున డిస్కౌంట్లు ప్రకటించడం మారిన మార్కెట్ పరిస్థితులకు అద్దం పడుతున్నది.

### ఇదీ సంగతి..

డిమాండ్‌కు మించి పెరిగిన ఉత్పత్తి, డీలర్ల వద్ద పేరుకుపోయిన వాహన నిల్వలు, తగ్గిన విడిభాగాల ధరలు.. మార్కెట్‌లో ఎలక్ట్రిక్ వెహికిల్స్ రేట్లపై డిస్కౌంట్లకు కారణమయ్యాయి. కొత్తగా వచ్చిన కార్పొరేట్ యావరేజ్ ఫ్యుయెల్ ఎఫీషియెన్సీ (కేఫ్) రెగ్యులేషన్లు కూడా ఇప్పుడున్న మాడళ్లపై ధరల తగ్గింపు దిశగా కంపెనీలను నడిపించాయని ఇండస్ట్రీ వర్గాలు చెప్తున్నాయి. ఈ క్రమంలోనే టాటా నెక్సాన్, మహీంద్రా ఎక్స్‌యూవీ400, హీరో వీ1 ప్రో-వీ1 ప్లస్, ఏథర్ 450-రిజ్టా మాడళ్లు చౌకయ్యాయని పేర్కొంటున్నాయి. చివరకు ఆన్‌లైన్ మార్కెటీర్ ఫ్లిప్‌కార్ట్ కూడా ఎలక్ట్రిక్ టూవీలర్లపై రూ.2,500-5,000 మేర ధరల్ని తగ్గించేసింది. ఇక ఈ డిస్కౌంట్లలో ఎక్కువ భాగం వాహన తయారీ సంస్థలు భరిస్తుండగా, మిగతా వాటాను డీలర్లు మోస్తున్నారు. ఎక్స్చేంజ్ బోనస్‌లు రూ.15,000 వరకు ఇస్తుండగా, ట్రేడ్ డిస్కౌంట్లు రూ.3,000-5,000 మధ్య ఉన్నాయి. మొత్తానికి దసరా, దీపావళి, క్రిస్మస్, న్యూ ఇయర్ జోష్‌ను అందిపుచ్చుకున్న వాహన రంగ కంపెనీలు.. పొంగల్, సంక్రాంతి ఉత్సాహాన్నీ క్యాష్ చేసుకోవాలని చూస్తున్నాయి.

### ఈ ఏడాది 15 కొత్త మాడల్స్

ఈ ఏడాది దేశీయ మార్కెట్‌లోకి ఏకంగా 15 కొత్త ఈవీలు రావచ్చని సమాచారం. అందులో మారుతీ సుజుకీ నుంచి ఈ-విటారా కూడా ఉండొచ్చని తెలుస్తున్నది. ఇక ఇప్పటికే దేశీయ ఈవీ మార్కెట్‌ను శాసిస్తున్న టాటా మోటర్స్ నుంచి సఫారీ, హారియర్ ఈవీ రకాలు రావచ్చని అంటున్నారు. అలాగే సియెర్రా ఈవీ పరిచయం కాబోతున్నట్టు చెప్తున్నారు. ఈ రెండు నెలల్లోనే ఇవి మార్కెట్‌కు వస్తాయని అంచనా. గత ఏడాది పంచ్, కర్వ్ ఈవీలను మార్కెట్‌లోకి టాటా తీసుకొచ్చిన సంగతి విదితమే. మరోవైపు మహీంద్రా నుంచి ఎక్స్‌యూవీ700, ఎక్స్‌యూవీ4ఎక్స్‌వో ఈవీలు రావచ్చని తెలుస్తోంది. ఇక హ్యుందాయ్ పాపులర్ మాడల్ క్రెటా కూడా ఈవీగా అందుబాటులోకి రాబోతున్నది. కియా ఈవీ5, ఎంజీ సైబర్‌స్టార్ వంటివి కూడా ఈ లిస్టులో ఉన్నాయి. కాగా, 2030 నాటికి భారతీయ మార్కెట్‌లో ఎలక్ట్రిక్ టూవీలర్ల వాటా దాదాపు 25 శాతానికి, ఈవీ ప్యాసింజర్ కార్ల వాటా 15 శాతానికి చేరవచ్చని ఇండస్ట్రీ నిపుణులు అంచనా వేస్తున్నారు. మారుతీ, టయోట, హ్యుందాయ్, హీరో, బజాజ్, టీవీఎస్, హొండా తదితర ప్రధాన సంస్థలు ఈవీ మార్కెట్‌పై దృష్టి పెడితే దేశీయ ఈవీ మార్కెట్ పరుగులు పెడుతుందని కూడా వారు విశ్లేషిస్తున్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# బిజినెస్..

# రికార్డుస్థాయికి ప్యాసింజర్ వాహనాల సేల్స్..

## టాప్‌గేర్‌లో మారుతి సుజుకీ

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

దేశవ్యాప్తంగా ప్యాసింజర్ వాహన విక్రయాలు టాప్‌గేర్‌లో దూసుకుపోతున్నాయి. గడిచిన సంవత్సరానికిగాను దేశీయంగా 43 లక్షల యూనిట్ల ప్యాసింజర్ వాహనాలు అమ్ముడయ్యాయి. వాహన దిగ్గజాలైన మారుతి సుజుకీ, హ్యుందాయ్, టాటా మోటర్స్, టయోటా కిర్లోస్కర్ మోటర్, కియాలు అత్యధిక వార్షిక వృద్ధిని నమోదు చేసుకోవడం ఇందుకు కలిసొచ్చింది. పీవీల విక్రయాలు దూసుకోవడానికి ప్రధానంగా గ్రామీణ ప్రాంత మార్కెట్ చాలా కీలక పాత్ర పోషించిందని, 2023లో అమ్ముడైన 41.1 లక్షల యూనిట్లతో పోలిస్తే రెండంకెల వృద్ధి నమోదైందని మారుతి సుజుకీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ అధికారి పార్థో బెనర్జీ తెలిపారు. గతేడాదిలో మారుతి అత్యధికంగా 17,90,977 యూనిట్ల ప్యాసింజర్ వాహనాలను విక్రయించింది. చిన్న స్థాయి నగరాలు, పట్టణాల్లో సైతం రిటైల్ అవుట్‌లెట్లను తెరవడానికి తీసుకున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయని, గత ఏడాది కంపెనీల వాహన విక్రయాలు



# నేడు ఇందిరాపార్కు వద్ద మహా సభ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కామారెడ్డి డిక్లరేషన్ అమలుతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలన్న డిమాండ్‌తో సావిత్రీ బాయి పూలే జయంతిని పురస్కరించుకొని ఈ నెల 3వ తేదీన ఇందిరా పార్కు వద్ద బీసీ మహాసభ పేరిట తెలంగాణ జాగృతి సంస్థ భారీ సభను తలపెట్టనుంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ట్వీట్ చేశారు. ఎన్నికల సమయంలో బీసీలకు హామీలిచ్చి.. అధికారంలోకి వచ్చాక వారికి కాంగ్రెస్ ప్రభుత్వం వెన్నుపోటు పొడిచిందని కవిత ధ్వజమెత్తారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇప్పుడు అటకెక్కాయని విమర్శించారు. సావిత్రీ బాయి పూలే జయంతి సందర్భంగా సామాజిక న్యాయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వానికి గుర్తు చేయడానికి రేపు ఉదయం 11 గంటలకు ఇందిరా పార్కు వద్ద బీసీ మహాసభ నిర్వహిస్తున్నట్లు కవిత తెలిపారు. బీసీ మహాసభ పోస్టర్‌ను బుధవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో కవిత ఆవిష్కరించారు.

# చెట్టును ఢీకొట్టిన ఆటో.. 15 మంది కూలీలకు గాయాలు

**మెదక్, అక్షిత ప్రతినిధి :**

కారును తప్పించబోయి ఓ ఆటో చెట్టును ఢీ కొట్టడంతో పలువురు కూలీలు గాయపడ్డారు. ఈ విషాదకర సంఘటన మెదక్ జిల్లా శివ్వంపేట మండలం చిన్న గొట్టిముక్కల వద్ద గురువారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. ఎదురుగా వస్తున్న కారును తప్పించబోయి ఆటో చెట్టును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న 15 మంది కూలీలకు గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు క్షతగాత్రులను నర్సాపూర్ ఏరియా హాస్పిటల్‌కు తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. త్రుటిలో పెను ప్రమాదం తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# భారతీయ జనతా పార్టీకి భారీ షాక్

## బీఆర్ఎస్‌లోకి చేరిన పీవీ మహేశ్ రెడ్డి



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

నిర్మల్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీకి భారీ షాక్ తగిలింది. బీజేపీ సీనియర్ నాయకులు పీవీ మహేశ్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో మహేశ్ రెడ్డి గులాబీ గూటికి చేరారు. ఈ సందర్భంగా మహేశ్ రెడ్డికి కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. నిర్మల్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని మహేశ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు రామకృష్ణారెడ్డి, ఇతర సీనియర్ నేతలు పాల్గొన్నారు.

# పరాహ అవతారంలో రామయ్య



**భద్రాచలం, అక్షిత ప్రతినిధి :**

దక్షిణాది అయోధ్య భద్రాచలంలో వైకుంఠ ఏకాదశి అధయనోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా రోజుకో అవతారంలో స్వామివారు దర్శనమిస్తున్నారు. ఇందులో భాగంగా మూడో రోజైన గురువారం వరాహ అవతారంలో స్వామి వారు భక్తులకు అభయమిస్తారు. మహానివేదన అనంతరం స్వామివారికి తిరువీధి సేవ నిర్వహిస్తారు. నృత్యాలు, మంగళ వాయిద్యాల నడుమ పురవీధుల్లో విహరిస్తారు. కాగా, రెండో రోజైన బుధవారం స్వామివారు కూర్మావతారంలో దర్శనమిచ్చారు. తొలుత స్వామివారిని మేళతాళాల నడుమ మిథిలా స్టేడియం వద్దకు ఊరేగింపుగా తీసుకువచ్చారు. అనంతరం కూర్మావతారంలో ఉన్న స్వామివారికి అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాల్లో భాగంగా జనవరి 9న తెప్పోత్సవం, 10న ఉత్తర ద్వార దర్శనమివ్వనున్నారు. ఉత్సవాల సందర్భంగా జనవరి 10 వరకు ఆలయంలో నిత్య కల్యాణాలను అధికారులు నిలిపివేశారు.

# స్టీల్ ఫ్యాక్టరీలో అగ్నప్రమాదం

## ఏడుగురు కార్మికులకు గాయాలు

**తిరుపతి, అక్షిత ప్రతినిధి :**

తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం పెన్నేపల్లి వద్ద ఎంఎస్ అగర్వాల్ స్టీల్ ఫ్యాక్టరీలో బుధవారం రాత్రి భారీ అగ్నిప్రమాదం జరిగింది. పరిశ్రమలోని ఫర్నేస్ బాయిలర్‌లో అగ్నిప్రమాదం సంభవించింది. పెద్ద శబ్దంతో బాయిలర్ పేలిపోయింది. ఆ సమయంలో అక్కడ పనిచేస్తున్న ఏడుగురు కార్మికులకు తీవ్రగాయాలయ్యాయి. గాయపడ్డ వారిని నాయుడుపేట, నెల్లూరు ఆస్పత్రులకు తరలించారు. ప్రమాద విషయం తెలుసుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకొని మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. కాగా, స్టీల్‌ప్లాంట్‌లో రాత్రి షిఫ్టులో 50 నుంచి 70 మంది కార్మికులు పనిచేస్తున్నట్లు సమాచారం. వీరంతా బీహార్‌వాసులేనని స్థానికులు చెబుతున్నారు. యాజమాన్యం వివరాలు చెప్పకుండా గోప్యత పాటిస్తుండటంతో అంతా అయోమయం నెలకొంది.

# బస్సులపై తెగిపడ్డ విద్యుత్ వైర్లు

అనంతపురం,

అనంత నగరంలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో బస్సులు దగ్ధమయ్యాయి. అనంతపురం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో జేసీ దివాకర్ రెడ్డికి చెందిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు దగ్ధమయ్యాయి. బస్సులపై కేవీ 11 వైర్ తెగి నిప్పురవ్వలు పడడంతో మంటలు ఎగిసిపడ్డాయి. దట్టమైన పొగలు చుట్టుప్రక్కల వ్యాపించాయి. దీంతో భయాందోళనలకు గురైన స్థానికులు పోలీసులు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ప్రమాదంలో 4 బస్సులు దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదం గురువారం తెల్లవారుజామున జరిగింది. బస్సుల వద్ద ఎవరూ లేకపోవడంతో తప్పిన పెను ప్రమాదం తప్పింది. ఎలాంటి ప్రాణాపాయం లేకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# డ్యూటీ విషయంలో ఇద్దరి పోలీసుల మధ్య గొడవ

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**

పోలీస్ శాఖలో క్రమశిక్షణ కొరవడుతున్నది. వివాహేతర సంబంధాలు, అవినీతి ఆరోపణలు, ఆత్మహత్యల వంటి ఘటనలు వరుసగా చోటుచేసుకుంటుండంతో శాఖ పరువుతీస్తున్నాయి. బుధవారం కుటుంబ కలహాలతో ఓ కానిస్టేబుల్ ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన మరువకముందే మరో ఘటన వెలుగులోకి వచ్చింది. సూర్యాపేట జిల్లా పెన్‌పహడ్ పీఎస్‌లో విధుల విషయంలో ఇద్దరు పోలీసులు గొడవపడ్డారు. కానిస్టేబుల్ రవి నాయక్, హోంగార్డు శ్రీనివాసులు మధ్య డ్యూటీ విషయమై ఇటీవల తగాదా జరిగింది. విషయం బయటికి పొక్కడంతో జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ చర్యలు తీసుకున్నారు. వారిద్దరిని వీఆర్‌కు అటాచ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఇక హైదరాబాద్ ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వర్తించే కానిస్టేబుల్ జటావత్ కిరణ్(36) కుటుంబ కలహాలతో ఓ కానిస్టేబుల్ ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మద్యానికి బానిసైన అతడు నిత్యం భార్య, పిల్లలను వేధిస్తున్నాడు. నూతన సంవత్సరం సందర్భంగా నాలుగు రోజులు ముందుగానే లీవ్ పెట్టాడు. బుధవారం ఉదయం కూడా మద్యం తాగి ఇంటికి వచ్చి కుటుంబసభ్యులతో గొడవ పెట్టుకున్నాడు. ఆ తర్వాత ఇంటి నుంచి వారిని బయటకు పంపి తలుపులు వేసుకుని ఉరేసుకున్నాడు. అదేవిధంగా ఫిర్యాదు చేసేందుకు పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన తన భార్యతో సీఐ డానియేల్ వివాహేతర సంబంధం పెట్టుకున్నాడని ప్రశాంత్ రెడ్డి అనే వ్యక్తి నల్లగొండ ఎస్పీ రమేశ్ చంద్ర పవార్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో సీఐని డీజీపీ కార్యాలయానికి ఎటాచ్ చేశారు. జ్యోతి అనే మహిళ నల్లగొండ టాస్క్‌ఫోర్స్‌లో ఎస్సైగా పనిచేస్తున్న తన భర్త మహేందర్ ఎక్సైజ్ కానిస్టేబుల్‌తో వివాహేతర సంబంధం పెట్టుకుని తమను పట్టించుకోవడం లేదని, తమకు కారుణ్య మరణం ప్రసాదించాలంటూ ఇద్దరు పిల్లలతో కలిసి కలెక్టరేట్ వద్ద ధర్నాకు దిగింది. అదేవిధంగా కామారెడ్డి జిల్లా భిక్కనూరు ఎస్సై సాయికుమార్, బీబీపేట కానిస్టేబుల్ శ్రుతితోపాటు కంప్యూటర్ ఆపరేటర్ గతేడాది డిసెంబర్ 26న చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. వారిమధ్య సాన్నిహిత్యమే బలవన్మరణానికి కారణమని ప్రాథమిక విచారణలో తేలింది. ఓ మహిళతో అక్రమ సంబంధం పెట్టుకున్నారన్న కారణంతో గతేడాది సెప్టెంబర్‌లో జగిత్యాల జిల్లా రాయికల్ ఎస్సై అశోక్‌ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. ఇలాంటి ఆరోపణలతోనే రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ఏఎస్సై కూడా సస్పెండ్ అయ్యారు. ఇలాంటి ఘటనలు వరుసగా బయటపడుతుండటంతో అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ఇప్పటికే అవినీతి ఆరోపణలు, భూవివాదాలతో పోలీసు శాఖ సతమతం అవుతున్నది.

# అమరావతిలో రూ.2,733 కోట్ల పనులకు పచ్చజెండా

## ఎస్ఐపీబీ ఆమోదించిన రూ.1,82,162 కోట్ల పెట్టుబడులకు ఓకే

## మున్సిపల్ చట్ట సవరణ ఆర్డినెన్స్‌కు అంగీకారం


## పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీలో కొత్తగా 19పోస్టులు

## తిరుపతిలో ఈఎస్ఐ ఆస్పత్రిని 100 పడకలకు పెంచాలని నిర్ణయం

## 14 అంశాల ఎజెండాలకు ఏపి క్యాబినెట్ ఆమోదం







**అమరావతి, అక్షిత ప్రతినిధి :**

అమరావతిలో రూ.2,733 కోట్లతో చేపట్టనున్న పనులతో పాటు సీఆర్‌డీఏ 44వ సమావేశంలో నిర్ణయం తీసుకున్న రెండు పనులకు ఏపి కేబినేట్ ఆమోదముద్ర వేసింది. మున్సిపల్ చట్ట సవరణ ఆర్డినెన్స్‌కు అంగీకారం తెలిపింది. భవన నిర్మాణాలు, లేఅవుట్ల అనుమతుల జారీ అధికారంపై సమావేశంలో చర్చ జరిగింది. అనుమతులు జారీ చేసే అధికారం మున్సిపాలిటీలకు బదలాయించేలా చట్ట సవరణకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఏపీ మంత్రివర్గ సమావేశం ముగిసింది. ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఏపీ కేబినెట్ భేటీ జరిగినది. మంత్రివర్గ సమావేశంలో 14 అంశాల ఎజెండాలకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రాష్ట్ర పర్యటనపై కేబినెట్‌లో చర్చ జరిగింది. జనవరి 8న ప్రధాని మోడీ వైజాగ్ రానున్నారు. వైజాగ్ పర్యటన సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని శంకుస్థాపనలు చేయనున్నారు. ప్రధాని పర్యటనకు భారీ ఏర్పాట్లు చేయాలని మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీలో కొత్తగా 19పోస్టుల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. తిరుపతిలో ఈఎస్ఐ ఆస్పత్రిని 100 పడకలకు పెంచేందుకు, గుంటూరు జిల్లా పత్తిపాడు మండలంలో 100 పడకల ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణానికి అంగీకారం తెలిపింది. ఎస్ఐపీబీ ఆమోదించిన రూ.1,82,162 కోట్ల పెట్టుబడులకు క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. రామాయపట్నంలో బీపీసీఎల్ ర్గి÷నైరీ, కాకినాడలో గ్రీన్ అమ్మోనియా ప్లాంట్ ఏర్పాటుపై సమావేశంలో చర్చించారు. నంద్యాల, వైఎస్ఆర్, కర్నూలు జిల్లాల్లో పవన, సౌర విద్యుత్ ఎ÷–లాంట్ల ఏర్పాటుకు మంత్రివర్గం అంగీకరించినట్లు తెలుస్తోంది. చిత్తూరు జిల్లాలో హోంశాఖ ఐఆర్ బెటాలియన్ ఏర్పాటుకు కేటాయించనున్న స్థలంపై క్యాబినెట్‌లో చర్చ జరిగినట్లు సమాచారం. అమరావతిలో రెండు ఇంజనీరింగ్ కాలేజీల పనులకు గ్రీన్ సిగ్నల్‌ఇచ్చారు. భవనాలు, లేఔట్‌ల అనుమతులను మున్సిపాలిటీలకు అప్పగిస్తూ చేసిన సవరణ ప్రతిపాదనకు ఆమోదం లభించింది. రాష్ట్రంలో కొత్తగా ఐదు సంస్థలు క్లీన్ ఎనర్జీలో రూ.83 వేల కోట్ల పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. విశాఖపట్నంలోని మిలీనియం టవర్స్‌లో 2,08,280 చదరపు అడుగుల విస్తీర్ణంలో టీసీఎస్ రూ.80 కోట్ల పెట్టుబడులకు అమోదంశ్రీ సత్యసాయి జిల్లా, గుడిపల్లిలో ఆజాద్ మొబిలిటీ ఇండియా లిమిటెడ్ సంస్థ ఎలక్ట్రిక్ త్రీ వీలర్ ట్రక్కులు, బస్సులు, బ్యాటరీ ప్యాక్‌ల కోసం ఈ సంస్థ రూ.1,046 కోట్ల పెట్టుబడిలకు క్యాబినెట్ ఆమోదం ఇచ్చింది. అనకాపల్లి జిల్లా రాంబిల్లిలోని 106 ఎకరాల్లో బాలాజీ యాక్షన్ బిల్డ్‌వెల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.1,174 కోట్ల పెట్టుబడులకు ఆమోదం ఇచ్చింది. వీటితో పాటు చిత్తూరు జిల్లాలో హోంశాఖ ఐఆర్ బెటాలియన్ ఏర్పాటుకు కేటాయించనున్న స్థలంపై క్యాబినెట్‌లో చర్చ జరిగినట్లు తెలుస్తోంది. సీఎం చంద్రబాబు తన డ్రీమ్ ప్రాజెక్ట్ అని పేర్కొన్న రాష్ట్రంలోని నదుల అనుసంధానం గోదావరి టూ బనకచర్ల ప్రాజెక్టుపై క్యాబినెట్‌లో చర్చ జరిగింది. ఎస్ఐపిబి అమోదించిన రూ.1,82,162 కోట్ల పెట్టుబడులకు క్యాబినెట్ అమోదం తెలపనుంది. ఈ పెట్టుబడులు వలన 2,63,411 మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశముంది. నెల్లూరు జిల్లా రామయ్యపట్నం లో 6 వేల ఎకరాల్లో రూ. 96,862 కోట్ల పెట్టుబడితో బీపీసీఎల్ భారీ రిఫైనరీ ఏర్పాటుకు మంత్రి మండలి అమోదం తెలపనుంది. దీని వలన 2,400 మందికి ఉపాధి కలగనుంది. మొత్తం 9 మిలియన్ మెట్రిక్ టన్నులు సామర్థ్యంతో ఐదు బ్లాకుల్లో రానున్న ఈ ప్రాజెక్టులో టౌన్‌షిప్, లెర్నింగ్ సెంటర్, రిఫైనరీ, పెట్రోకెమికల్స్ యూనిట్స్, క్రూడ్ ఆయిల్ టెర్మినల్, గ్రీన్ హెచ్2, అడ్మినిస్ట్రేషన్ బ్లాకులు నిర్మించ నున్నారు. వచ్చే 20 ఏళ్లలో ఈ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రానికి రూ. 88,747 కోట్ల ఆదాయం రానుంది.. 2029లోగా మొత్తం ప్రాజెక్టు పూర్తి కానుంది. విశాఖపట్నంలోని మిలీనియం టవర్స్‌లో 2,08,280 చదరపు అడుగుల విస్తీర్ణంలో టీసీఎస్ రూ. 80 కోట్ల పెట్టుబడులకు అమోదం తెలపనుంది. దీంతో 2 వేల మందికి ఉద్యోగాలు రానున్నాయి. శ్రీ సత్యసాయి జిల్లా, గుడిపల్లిలో ఆజాద్ మొబిలిటీ ఇండియా లిమిటెడ్ సంస్థ ఎలక్ట్రిక్ త్రీ వీలర్ ట్రక్కులు, బస్సులు, బ్యాటరీ ప్యాక్‌ల కోసం ఈ సంస్థ రూ. 1,046 కోట్ల పెట్టుబడిలకు క్యాబినెట్ అమోదం తెలపనుంది. దీని ద్వారా 2,381 మందికి ఉపాధి కలుగనుంది..దీనికి కూడా క్యాబినెట్ ఆమోదం తెలపనుంది.. రాష్ట్రంలో కొత్తగా ఐదు సంస్థలు క్లీన్ ఎనర్జీలో రూ. 83 వేల కోట్ల పెట్టుబడులకు.. వీటితోపాటు సీఎం చంద్రబాబు తన డ్రీమ్ ప్రాజెక్ట్ అని పేర్కొన్న రాష్ట్రంలోని నదుల అనుసంధానం గోదావరి టూ బనకచర్ల ప్రాజెక్టుపై క్యాబినెట్‌లో చర్చకు వచ్చే అవకాశం ఉంది. గడిచిన ఆరు నెలల పాలన రానున్న ఏడాది పాలనలో తీసుకురావాల్సిన మార్పులు చేర్పులపై మంత్రులకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశా నిర్దేశం చేయనున్నారు. ఇప్పటికే మంత్రులందరి నుంచి పర్ఫామెన్స్ రిపోర్టులను తీసుకున్న సీఎం... వాటి పైన, తన వద్ద ఉన్న రిపోర్టుల వివరాలతో కలిపి క్యాబినెట్లో చర్చించే అవకాశం ఉన్నట్లు తెలియవచ్చింది.

# బోరుగడ్డ అనిల్ బెయిల్ పిటిషన్‌ను కొట్టివేత

## సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులపై హైకోర్టు ఆగ్రహం

**అమరావతి, అక్షిత ప్రతినిధి :**

రౌడీషీటర్ బోరుగడ్డ అనిల్ బెయిల్ పిటిషన్‌ను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. నిందితుడు సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టడమే పనిగా పెట్టుకున్నారా అని వ్యాఖ్యానించింది. ఇలాంటి వారిని క్షమించడానికి వీల్లేదని తేల్చి చెప్పింది. పిటిషనర్‌కు పూర్వ నేర చరిత్ర ఉందని పోలీసులు కోర్టుకు తెలిపారు. అనుచిత పోస్టుల వ్యవహారంలో నమోదైన 2 కేసుల్లో ఇప్పటికే ఛార్జిషీట్ దాఖలైందని చెప్పారు. సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టిన వ్యవహారంలో బోరుగడ్డ అనిల్‌పై అనంతపురం నాలుగో పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఆయన బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేసుకోగా.. తాజాగా గురువారం హైకోర్టు కొట్టివేసింది. వైకాపా అధికారంలో ఉన్న ఐదేళ్ల కాలంలో బోరుగడ్డ అనిల్ అరాచకానికి హద్దే లేకుండా పోయింది. పోలీసులు సైతం అతనివైపు చూడాలంటేనే భయపడే పరిస్థితి కల్పించాడు. గుంటూరు నగరానికి చెందిన అనిల్.. కేంద్రమంత్రిగా పని చేసిన రాందాస్ అఠావలె అనుచరుడిగా చెప్పుకొంటూ రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడిగా చలామణి అయ్యాడు. జగన్‌ను అన్నా అని సంబోధిస్తూ తానూ పులివెందులకు చెందినవాడినేనంటూ వైకాపాతో అంటకాగాడు. జగన్‌కు తొత్తుగా వ్యవహరిస్తూ ప్రతిపక్షాలు, ప్రతిపక్షనేతలపై సభ్యసమాజం తలదించుకునేలా సామాజిక మాధ్యమాలు, టీవీ డిబేట్‌లలో ఇష్టానుసారం దూషణలు చేశాడు. వైకాపా ఐదేళ్ల పాలనలో జగన్‌కు వ్యతిరేకంగా ఎవరూ మాట్లాడినా వారిపై అసభ్యకర పదజాలంతో విరుచుకుపడేవాడు. జగన్‌ను వ్యతిరేకిస్తూ మాట్లాడితే చంపేస్తానంటూ బెదిరింపులకు దిగేవాడు. చంద్రబాబునాయుడు, పవన్‌కల్యాణ్, లోకేశ్‌ను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేశాడు. ప్రతిపక్షాలకు చెందిన మహిళల గురించి అసభ్యకరంగా మాట్లాడి దూషించేవాడు. అప్పట్లో జగన్ పేరు చెప్పి గుంటూరు నగరంలో దందాలు, దౌర్జన్యాలతో హల్‌చల్ చేశాడు. నాడు అధికార పార్టీ వైకాపా అండదండలు ఉండటంతో ఇష్టారాజ్యంగా చెలరేగిపోయాడు. జగన్ పేరు చెబుతుండటంతో పోలీసుల అతని వైపు కన్నెత్తి చూడలేదు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



# కాంచన-4లో నాయికగా పూజాహెగ్డే

రెండేళ్లుగా మంచి విజయం కోసం నిరీక్షిస్తోంది అగ్ర కథానాయిక పూజాహెగ్డే. గత ఏడాది ఈ భామ తెరపై కనిపించలేదు. సినిమాల ఎంపికలో సెలెక్టివ్‌గా ఉండాలని నిర్ణయించుకున్నానని, అందుకే కాస్త బ్రేక్ తీసుకున్నానని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చెప్పింది. ప్రస్తుతం ఈ భామ భారీ సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉంది. తమిళంలో దళపతి విజయ్, సూర్య చిత్రాల్లో నాయికగా అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నది. ఈ సినిమాలు తనకు బ్రేక్‌నిస్తాయని, నాయికగా తిరిగి పూర్వ వైభవాన్ని సొంతం చేసుకుంటానని ధీమా వ్యక్తం చేస్తోంది. తాజాగా ఈ అమ్మడు తమిళంలో మరో బంపరాఫర్‌ను చేజిక్కించుకుంది. రాఘవ లారెన్స్ 'కాంచన-4' చిత్రంలో పూజా హెగ్డే కథానాయికగా నటించనుందని గత కొద్దినెలలుగా వార్తలొస్తున్నాయి. తాజా సమాచారం ప్రకారం ఆమె దాదాపుగా ఖరారయ్యారని తెలిసింది. ఇందులో పూజాహెగ్డే డెవిల్ రోల్‌లో నటించనుందని అంటున్నారు. త్వరలో ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన రానుంది.



# ఉప్పొంగే పరువాలతో హీట్ పెంచేస్తున్న హెబ్బా పటేల్



# పుట్టపర్తి సాయిబాబా సన్నిధిలో నటి సాయిపల్లవి

కొత్త ఏడాది సందర్భంగా అందరూ న్యూ ఇయర్ సెలబ్రేషన్స్‌లో మునిగితేలుతుంటే సాయి పల్లవి మాత్రం ఆధ్యాత్మికం వైపు వెళ్లింది. కొత్త సంవత్సరం కానుకగా.. ప్రపంచ ప్రసిద్ధి చెందిన పుట్టపర్తి శ్రీ సత్య సాయి బాబాను దర్శించుకుంది సాయి పల్లవి. కుటుంబంతో కలిసి పుట్టపర్తికి వెళ్లిన సాయిపల్లవి ప్రత్యేక పూజలు నిర్వహించింది. అనంతరం బాబా నామస్మరణ చేస్తూ ఆధ్యాత్మికతను చాటుకుంది. ఈ సందర్భంగా పట్టుచీరలో సంప్రదాయంగా మెరిసి ఆకట్టుకుంది. కాగా ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

# 2025 లక్కీ ఇయర్

వచ్చే ఏడాది ఆడియన్స్‌కి డబుల్ ట్రీట్ ఇవ్వనున్నది అందాలభామ నిధి అగర్వాల్. ఒకే ఏడాది ఇద్దరు సూపర్‌స్టార్లతో రెండు పానిండియా సినిమాల్లో ఆమె మెరవనున్నది. అందులో ఓ సినిమా పవన్‌కల్యాణ్ 'హరిహర వీరమల్లు' కాగా, రెండో సినిమా ప్రభాస్ 'రాజా సాబ్'. ఈ సందర్భంగా ఆమె ఆనందాన్ని వ్యక్తం చేస్తూ.. 'పవన్ సార్‌తో 'హరిహర వీరమల్లు'లో నటించడం చాలా ఆనందంగా ఉంది. అసలు ఆయనతో స్క్రీన్ షేర్ చేసుకోవడం గర్వకారణం కూడా. ఇక 'రాజా సాబ్'లో ప్రభాస్ సార్‌తో కలిసి నటించడం మరిపోలేని అనుభూతి. సినిమాకోసం టీమ్ మొత్తం డెడికేటెడ్‌గా పనిచేస్తున్నారు.



# ముద్దుల్లో మునిగిపోతూ కొత్త ఏడాదికి స్వాగతం..

బాలీవుడ్ నటి సోనాక్షి సిన్హా దంపతులు 2025 సంవత్సరానికి వినూత్న రీతిలో స్వాగతం పలికారు. ముద్దుల్లో మునిగిపోతూ ఆస్ట్రేలియా లోని సిడ్నీ నగరంలో న్యూ ఇయర్ వేడుకలు జరుపుకున్నారు. ఈ సెలబ్రేషన్స్‌కు సంబంధించిన వీడియోను సోనాక్షి కపుల్ సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఈ వీడియో ఇప్పుడు వైరల్‌గా మారింది.





# త్వరలో కల్కి షూటింగ్ ప్రారంభం..

'కల్కి 2898ఏడీ' సినిమా షూటింగ్ త్వరలో మొదలుకానున్నదనీ.. దీపిక పదుకోన్ షూట్‌లో పాల్గొనబోతున్నారని ఓ వార్త బాలీవుడ్ మీడియాలో చక్కర్లు కొడుతున్నది. రీసెంట్‌గా ఈ వార్తపై స్పందించింది దీపికా పదుకోన్. "కల్కి' షూటింగ్ త్వరలో మొదలుకానున్నదని వినిపిస్తున్న మాటలో నిజంలేదు. నావరకూ ఎలాంటి సమాచారం లేదు కూడా. అయినా ప్రస్తుతం నా ఆలోచనలన్నీ నా కుమార్తె 'దువా' పైనే ఉన్నాయి. తనను దగ్గరుండి చూసుకోవాలి.

# గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయ నిర్మాణానికి ప్రణాళికలు

**నిర్మాణం 3.4 లక్షల చెట్లు తొలగించాలని నిర్ణయం**

**353కుటుంబాలను తరలించాల్సిక తప్పదు**

**తిరువనంతపురం, అక్షిత ప్రతినిధి :**

శబరిమల సమీపంలో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాన్ని నిర్మించేందుకు ప్రణాళికలు వేశారు. అయితే ఆ విమానాశ్రయం కోసం సుమారు 3.4 లక్షల చెట్లను తొలగించాల్సి ఉంటుందని కొట్టాయం జిల్లాశాఖ ఓ నివేదికను తయారు చేసింది. దీని కోసం సోషల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ నివేదికను రూపొందించారు. ఒకవేళ ఎయిర్‌పోర్టు నిర్మిస్తే సుమారు 353 కుటుంబాలను తరలించాల్సి వస్తుందని రిపోర్టులో పేర్కొన్నారు. ఎయిర్‌పోర్టు నిర్మాణం కోసం 3.3 లక్షల రబ్బరు, 2492 టేకు, 2247 వైల్డ్ జాక్, 1131 జాక్‌ఫ్రూట్, 828 మహోగని, 184 మామిడి చెట్లను తొలగించాల్సి ఉంటుంది. చెట్లతో పాటు ఆ ప్రాంతంలో ఉన్న ఏడు మతపరమైన ప్రదేశాలను మార్చాల్సి వస్తోందని రిపోర్టులో తెలిపారు. శబరిమల గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టు ద్వారా 347 కుటుంబాలు నేరుగా నష్టపోనున్నారు. దీంట్లో 238 కుటుంబాలు చెరువెల్లి ఎస్టేట్‌లో పనిచేస్తున్నారు. ఇక్కడే చెరువెల్లి జాతి ఆవు కూడా కనిపిస్తుంది. ఒకవేళ ఎస్టేట్‌ను మార్చేస్తే, అప్పుడు ఆవుల పరిస్థితి దయనీయంగా ఉంటుందని రిపోర్టులో వెల్లడించారు. శబరిమల విమానాశ్రయం కోసం 1039.876 హెక్టార్ల భూమి అవసరం ఉంటుంది. ఆ భూమిని మణిమాల, ఎరుమేలి సౌత్ గ్రామాల నుంచి సేకరించనున్నారు. శబరిమల యాత్రికులు, ఎన్ఆర్ఐలు, పర్యాటకులు, ఇతర ప్రయాణికుల ఉద్దేశంతో కేఎస్ఐడీసీ ప్రాజెక్టును చేపట్టనున్నట్లు తెలిపారు. శబరిమల ఎయిర్‌పోర్టుతో ట్రావెన్‌కోర్ యాత్రా స్థలాలకు వెళ్లే మార్గాలకు దారి సులువు అవుతుంది. వావరు మసీదు, మారమన్ కన్వెన్షన్, ఎటుమన్నూర్ మహాదేవ ఆలయం లాంటి ప్రదేశాలకు యాక్సిస్ పెరుగుతుంది. స్థానికంగా ఆర్థిక వ్యవస్థ బలపడనున్నది. టూరిస్టుల సంఖ్య పెరగనున్నది. కుమరొక్కం బ్యాక్‌వాటర్స్, మున్నార్ హిల్ స్టేషన్స్, గావి ఫారెస్ట్, టెక్కడీ వైల్డ్‌లైఫ్ సాంక్చురీ, పెరియార్ టైగర్ రిజర్వ్, ఇడుక్కి డ్యామ్‌కు లింకు రోడ్డు ఈజీ అవుతుంది.

# అసదుద్దీన్ పిటిషన్ విచారణకు సుప్రీం ఒకే

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

1991 నాటి ప్రార్థనా స్థలాల చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరుతూ ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఓవైసీ దాఖలు చేసిన పిటీషన్‌పై విచారణ చేపట్టేందుకు సుప్రీంకోర్టు ఇవాళ అంగీకారం తెలిపింది. 1947, ఆగస్టు 15వ తేదీ నాడు మతపరమైన స్థలాల అంశంలో ఎటువంటి చట్టం అమలులో ఉందో, అదే తరహా విధానాన్ని మెయిన్‌టేన్ చేయాలని ఆ పిటీషన్‌లో కోరారు. చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసులో విచారణ చేపట్టింది. ప్రార్థనా స్థలాలకు చెందిన కేసులతో లింకున్న వాటికి అసద్ పిటీషన్‌ను జోడించాలని సుప్రీం ఆదేశించింది. ఫిబ్రవరి 17వ తేదీ ఆ పిటీషన్‌పై విచారణ జరిగే అవకాశాలు ఉన్నాయి. ఎంపీ అసదుద్దీన్ తరపున అడ్వకేట్ నిజాం పాషా వాదించారు.

# అందుకే ఆ దేవుడ్ని ప్రార్థించా : అజిత్ పవర్ తల్లి

**ముంబై, అక్షిత ప్రతినిధి :**

మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ తల్లి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎన్సీపీ (ఎస్పీ) చీఫ్ శరద్ పవార్, తన కుమారుడు మళ్లీ కలవాలని దేవుడ్ని ప్రార్థించినట్లు తెలిపారు. తన ప్రార్థనలు ఫలిస్తాయని ఆశిస్తున్నట్లు చెప్పారు. కొత్త ఏడాది తొలి రోజైన బుధవారం అజిత్ పవార్ తల్లి ఆశా–తాయ్ పవార్, పంఢర్‌పూర్‌లోని ప్రసిద్ధ విఠల్, రుక్మిణీ ఆలయాన్ని సందర్శించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. తన కుమారుడు, విడిపోయిన శరద్ పవార్ మధ్య మళ్లీ సయోధ్య కుదరాలని విఠల్ స్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. 'పవార్ కుటుంబంలో ఉన్న మనస్తాపాలన్నీ తొలగిపోవాలని నేను ప్రార్థించా. అజిత్, శరద్ పవార్ మళ్లీ కలవాలని నేను ప్రార్థించా. నా ప్రార్థనలు ఫలిస్తాయని ఆశిస్తున్నా' అని అన్నారు. కాగా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో సత్తా చాటిన తర్వాత అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ, ప్రత్యర్థి శరద్ పవార్ వర్గాన్ని ఏకతాటిపైకి తెచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో శరద్ పవార్‌తో తన కుమారుడు మళ్లీ కలవాలని అజిత్ పవార్ తల్లి ఆశా–తాయ్ పవార్ బహిరంగంగా ప్రస్తావించడం ప్రాధాన్యత సంతరించుకున్నది. ఎన్సీపీలో కీలక నేత ప్రఫుల్ పటేల్ కూడా దీనిపై స్పందించారు. 'శరద్ పవార్ మాకు దేవుడు లాంటివారు. పవార్ కుటుంబం ఏకమైతే నేను చాలా సంతోషిస్తా' అని మీడియాతో అన్నారు.

# మహా కుంభమేళాకు ప్రయాగ్‌రాజ్ ముస్తాబు

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

జనవరి 13 నుంచి ప్రారంభమయ్యే మహా కుంభమేళాకు ఉత్తరప్రదేశ్‌లోని గంగ, యమున, సరస్వతి (అంతర్వాహిని) నదుల సంగమ ప్రదేశం ప్రయాగ్‌రాజ్ ముస్తాబవుతోంది. మహా కుంభమేళాకు తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. అయితే, ఈ కుంభమేళాకు బాంబు బెదిరింపులు రావడం ప్రస్తుతం కలకలం రేపుతోంది. ఓ ఎక్స్ యూజర్ ఈ బెదిరింపులకు పాల్పడ్డాడు. మతపరమైన ఈ కార్యక్రమానికి హాజరయ్యే కనీసం 1,000 మందిని లక్ష్యంగా చేసుకొని బెదిరింపులకు పాల్పడ్డాడు. వెంటనే అప్రమత్తమైన యూపీ పోలీసులు సదరు ఎక్స్ యూజర్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ మేరకు దర్యాప్తు చేపట్టారు. కాగా, మహా కుంభమేళాకు ప్రయాగ్‌రాజ్ సిద్ధమవుతోంది. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకూ 45 రోజుల పాటు నిర్వహించనున్న ఈ ఉత్సవానికి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కుంభమేళాలో 45 కోట్లమంది భక్తులు పాల్గొని గంగాస్నానం ఆచరిచేం అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో యూపీ ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తోంది. దీనిలో పాల్గొనే భక్తుల సౌకర్యం కోసం 1,60,000 టెంట్లు, 1,50,000 మరుగుదొడ్లను ఏర్పాటు చేస్తున్నారు. 15,000 మంది పారిశుద్ధ్య కార్మికులు పని చేస్తారు. 1,250 కిలోమీటర్ల పైప్‌లైనును సిద్ధం చేస్తున్నారు. 67 వేల ఎల్ఈడీ లైట్లు, 2 వేల సోలార్ లైట్లు, 3 లక్షల మొక్కలు ఏర్పాటవుతున్నాయి. కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత కెమెరాలు, ఆర్ఎఫ్ఐడీ రిస్ట్‌బ్యాండ్స్, యాప్ ట్రాకింగ్‌లతో భక్తులను లెక్కిస్తారు.

# ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా ఆందోళనలు

**సూర్యాపేట,**

సూర్యాపేట జిల్లాలో ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా ఆందోళనలు ఉధృతమవుతున్నాయి. మోతె మండలం రావిపహాడ్‌లో ఎన్ఎంకే బయో ఫ్యూయల్స్ ప్రైవేట్ లిమిటెడ్ చేపడుతున్న ఇథనాల్ ఫ్యాక్టరీపై స్థానికులు కొద్దిరోజులుగా ఆందోళన నిర్వహిస్తున్నారు. అయినప్పటికీ యజమానులు ఫ్యాక్టరీ నిర్మాణం కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో ప్రజా సంఘాలు ఆందోళనలు తీవ్రతరం చేశాయి. బుధవారం రావిపహాడ్‌లోని ఇథనాల్ ఫ్యాక్టరీ ఎదుట వామపక్ష, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఇథనాల్ పరిశ్రమను మూసివేయాలంటూ నినాదాలు చేశారు. ఆందోళనల నేపథ్యంలో ఇథనాల్ పరిశ్రమ ఎదుట భారీగా పోలీసులను మోహరించారు.

# 132 గంటలు రద్దీ వల్ల రోడ్లపైనే వాహనాలు

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

మన దేశంలో ట్రాఫిక్ జామ్ అంటే ముందుగా గుర్తొచ్చేది కర్ణాటక రాజధాని బెంగళూరు మహానగరమే. స్వల్ప దూరానికే గంటలు గంటలు వేచి చూడటం నగర పౌరులకు నిత్యం అనుభవమే. వాహనాల ట్రాఫిక్‌తో ప్రయాణం నరకప్రాయంగా ఉండే నగరాల జాబితాలో బెంగళూరుది దేశంలోనే అగ్రస్థానం. ఇప్పుడు ట్రాఫిక్ జామ్ పరంగా ఆసియాలోనే టాప్ 10 నగరాల జాబితాలో బెంగళూరు మొదటిస్థానంలో నిలిచింది. టామ్‌టామ్ ట్రాఫిక్ ఇండెక్స్ 2023 ప్రకారం.. ఆసియాలోనే అత్యంత రద్దీగా ఉండే టాప్ 10 నగరాల జాబితాలో బెంగళూరు తొలి స్థానంలో నిలిచింది. ఇక్కడ పీక్ అవర్స్‌లో కేవలం 10 కిలోమీటర్ల దూరానికే ఏకంగా 28 నిమిషాల 10 సెకన్ల సమయం పడుతుంది. అంటే ఈ టెక్‌హబ్‌లోని నివాసితులు ఏటా దాదాపు 132 గంటలపాటు ట్రాఫిక్ జామ్‌లోనే చిక్కుకుపోతారు. అందుకు కారణంగా బెంగళూరులో రద్దీకి తోడు నగరం వేగంగా విస్తరిస్తుండటమే. దక్షిణ, ఉత్తర భారతదేశంలోని చాలా రాష్ట్రాల ప్రజలు ఎక్కువగా బెంగళూరుకే వెళ్తుంటారు. ఐటీ కంపెనీల్లో ఉద్యోగాలు చేస్తూ అక్కడే నివసిస్తుంటారు. దీంతో పట్టణం కూడా బాగా విస్తరిస్తోంది. మరోవైపు ఈ సిలికాన్ సిటీలో ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టేందుకు పాలకులు ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం రావడం లేదు. నగర రోడ్లలో ప్రయాణం నరకయాతంగా మారిపోయింది. ఇక పీక్స్ అవర్స్, హాలిడేస్‌లో ట్రాఫిక్‌ను తప్పించుకోవడం పెద్ద టాస్క్‌గా మారింది. ఇక ఈ జాబితాలో బెంగళూరు తర్వాత పూణె రెండో స్థానంలో నిలిచింది. ఇక్కడ 10 కిలోమీటర్ల దూరానికి 27 నిమిషాల 50 సెకన్ల సమయం పడుతోంది. ఆ తర్వాత ఫిలిప్పీన్స్‌లోని మనీలా (27 నిమిషాల 20 సెకన్లు) , తైవాన్‌లోని తైచుంగ్ (26 నిమిషాల 50 సెకన్లు), జపాన్‌లోని సప్పోరో (26 నిమిషాల 50 సెకన్లు), తైవాన్‌లోని (26 నిమిషాలు), జపాన్‌లోని నగోయా (24 నిమిషాల 20 సెకన్లు), ఇండొనేషియాలోని జకార్తా (23 నిమిషాల 20 సెకన్లు) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. టామ్‌టామ్ ట్రాఫిక్ సూచిక 6 ఖండాల్లోని 55 దేశాల్లో ఉన్న 387 నగరాల మీద రీసెర్చ్ చేసి నివేదిక విడుదల చేసింది. నగరాల్లో సగటు ప్రయాణ సమయం, ఇంధన ఖర్చులతోపాటు మరికొన్ని అంశాలను ఆధారంగా చేసుకొని నివేదికను సిద్ధం చేసింది. ఇక ప్రపంచ వ్యాప్తంగా చూస్తే యూకేలోని లండన్ అత్యంత నెమ్మదిగా వాహనాలు కదిలే నగరంగా నిలిచింది. ఇక్కడ సగటున 10 కిలోమీటర్ల దూరానికి 37 నిమిషాల 20 సెకన్ల సమయం పడుతుంది.

# అమరావతి నిర్మాణంలో మరింతవేగం

**త్వరగా పనులు పూర్తి చేసేలా కార్యాచరణ**

**నిధులకు కేబినేట్ ఆమోదంతో తొలగనున్న అడ్డంకులు**

**అమరావతి, అక్షిత ప్రతినిధి :**

అమరావతి పునర్నిర్మాణం కోసం ప్రభుత్వం వేగం పెంచింది. మూడేళ్లలో అమరావతి రాజధాని నిర్మాణం పూర్తి చేస్తామన్న సిఎం చంద్రబాబు ప్రకటన మేరకు క్షేత్రస్థాయిలో పనుల్లో కూడా వేగం పెరిగింది. వివిధ పనులకు సంబంధించి నిధుల సమీకరణ జరిగింది. కేబినేట్‌లో కూడా రాజధాని నిర్మాణాలకు ఆమోదం లభించడంతో ఇక పనుల్లో మరింత వేగం పుంజుకోనుంది. ఈ క్రమంలో కొత్త ఏడాది తొలిరోజున పలు పనులకు ప్రభుత్వం టెండర్లు పిలిచింది. ప్రపంచ బ్యాంకు, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు(ఏడీబీ) రుణంతో రాజధానిలో చేపట్టబోయే ఐదు పనులకు సీఆర్డీఏ, అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్(ఏడీసీ) వేర్వేరుగాటెండర్లు ఆహ్వానించాయి. రూ.2,323.25 కోట్ల విలువైన పనులకు శ్రీకారం చుట్టాయి. సీఆర్డీఏ ఆధ్వర్యంలో రెండు ఎల్పీఎస్ జోన్లలో మౌలిక వసతుల కల్పన, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, అఖిల భారత సర్వీసు అధికారుల నివాస సముదాయాల్లో మిగిలిన పనులు చేసేందుకు బిడ్లను ఆహ్వానించారు. ఈ నెల 22 మధ్యాహ్నం 2 గంటల వరకు టెండర్ల దాఖలుకు అవకాశం కల్పించారు. అదేరోజు సాయంత్రం 4 గంటలకు సాంకేతిక బిడ్లను తెరవనున్నారు. వరద నియంత్రణ, ట్రంక్ ఇన్‌ఫ్రా పనుల కోసం ఏడీసీ టెండర్లు పిలిచింది. రాజధాని నగరం జోన్ 1ఏ పరిధి నెక్కల్లులోని కొంతభాగంలో ఎల్పీఎస్ లేఔట్లలో రోడ్లు, తాగునీటి సరఫరా, డ్రెయిన్లు, విద్యుత్తు, ఇంటర్నెట్ కేబుల్ వేసేందుకు డక్టల నిర్మాణం, అవెన్యూ ఎ÷-లాంటేషన్ తదితర పనుల్ని రూ.448.32 కోట్లతో చేపట్టనున్నారు. జోన్ 1బి ప్రాంతం నెక్కల్లు, శాఖమూరులోని ఎల్పీఎస్ లేఔట్లలోని కొన్నిభాగాల్లో తాగునీటి పైపులైన్లు, పచ్చదనం అభివృద్ధి, తాగునీరు, మురుగునీరు, విద్యుత్తు తీగల కోసం డక్టల నిర్మాణ పనులు చేపడతారు. ఇందుకు రూ.588.04 కోట్లతో టెండర్లు పిలిచారు. ఎమ్మెలే, ఎమ్మెల్సీ, అఖిల భారత సర్వీసు అధికారుల నివాస సముదాయాలకు సంబంధించిన 18 టవర్లలో రూ.434.32 కోట్లతో విద్యుత్తు, ప్లంబింగ్, శానిటరీ వస్తువుల ఏర్పాటు, సెక్యూరిటీ, అగ్నిమాపక వ్యవస్థ ఏర్పాటు తదితర పనులు చేపట్టనున్నారు. నీరుకొండ రిజర్వాయర్ వద్ద మిగిలిపోయిన వరద నియంత్రణ పనులను రూ.470.75 కోట్లతో చేపట్టనున్నారు. బిడ్ల దాఖలుకు 22 వరకు గడువు ఇచ్చారు. రాజధానిలో మిగిలిన రోడ్లు, వర్షపు నీటి మళ్లింపు డ్రెయిన్లు, పాదచారుల బాటలు, సైకిల్ ట్రాక్‌లు, పచ్చదనం అభివృద్ధి, వీధి దీపాలు తదితర పనులకు రూ.381.82 కోట్లతో టెండర్లు పిలిచారు. వీటికి ఈ నెల 23 వరకు గడువు ఇచ్చారు. ఇదే క్రమంలో గురువారం జరిగిన కేబినేట్‌లో కూడా వివిధ పనులకు సంబంధించిన కేటాయింపులకు ఆమోదం లభించింది. సిఆర్‌డిఎ పరిధిలో ఇక పనులను త్వరగా పూర్తి చేసేలా ప్రభుత్వం పూనుకుంది.

# జడ్జిల నియామకాలను వెంటనే చేపట్టండి : వినోద్‌కుమాం

**కోల్‌కతా, అక్షిత ప్రతినిధి :**

పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు చేశారు. తమ రాష్ట్రంలోకి చొరబాట్లకు కేంద్ర ప్రభుత్వం ముఖ్య పాత్ర పోషిస్తున్నదని విమర్శించారు. అందుకే బంగ్లాదేశీయుల చొరబాట్లను బీఎస్ఎఫ్ అనుమతిస్తున్నదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వానిది 'నీచమైన బ్లూప్రింట్' అని మండిపడ్డారు. బంగ్లాదేశ్ నుంచి చొరబాట్లు బెంగాల్‌లో శాంతికి విఘాతం కలిగిస్తోందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇటీవల ఆరోపించారు. అలాగే ఓటు బ్యాంకు కోసం బంగ్లాదేశీయులకు సంబంధిత పత్రాలను టీఎంసీ అందజేస్తున్నదని, వారి చొరబాట్లకు సహకరిస్తున్నదని బీజేపీ విమర్శించింది. కాగా, గురువారం అధికారులతో సమావేశం సందర్భంగా సీఎం మమతా బెనర్జీ ఈ ఆరోపణలపై స్పందించారు. రాష్ట్రాన్ని అస్థిరపరిచేందుకు బంగ్లాదేశ్ నుంచి చొరబాట్లను కేంద్ర బలగాలు అనుమతిస్తున్నాయని ఆరోపించారు. కేంద్రం 'నీచమైన బ్లూప్రింట్' అమలు చేస్తున్నదని విమర్శించారు. 'వివిధ ప్రాంతాల నుంచి బెంగాల్‌లోకి చొరబాట్లను బీఎస్ఎఫ్ అనుమతిస్తోంది. మహిళలను చిత్రహింసలకు గురిచేస్తోంది. సరిహద్దులను టీఎంసీ కాపాడటం లేదు. సరిహద్దు మా చేతుల్లో లేదు. కాబట్టి చొరబాట్లను టీఎంసీ అనుమతించిందని ఎవరైనా ఆరోపిస్తే, అది బీఎస్ఎఫ్ బాధ్యత అని నేను ఎత్తి చూపుతా' అని అన్నారు. మరోవైపు సరిహద్దులో చొరబాట్ల గురించి రాష్ట్ర పోలీసులతో పాటు కేంద్రం వద్ద కూడా సమాచారం ఉందని మమతా బెనర్జీ తెలిపారు. డీజీపీ రాజీవ్ కుమార్‌తోపాటు స్థానిక వర్గాల నుంచి తనకు సమాచారం అందిందని చెప్పారు. దీని గురించి కేంద్రానికి ఘాటుగా లేఖ రాస్తానని అన్నారు. అలాగే చొరబాట్లను బీఎస్ఎఫ్ అనుమతించే ప్రాంతాలను గుర్తించి దర్యాప్తు చేయాలని డీజీపీని ఆదేశిస్తానని స్పష్టం చేశారు. కాగా, పొరుగున ఉన్న బంగ్లాదేశ్‌లో శాంతి నెలకొనాలని ఆశిస్తున్నట్లు మమతా బెనర్జీ తెలిపారు. 'మాకు శత్రుత్వం లేదు. కానీ గూండాలను ఇక్కడకు అనుమతిస్తున్నారు. వారు నేరాలకు పాల్పడి సరిహద్దు దాటి తిరిగి వస్తున్నారు. ఈ చొరబాట్లను బీఎస్ఎఫ్ అనుమతిస్తోంది. ఇందులో కేంద్రం పాత్ర కూడా ఉంది' అని అన్నారు. బెంగాల్‌లో ఉగ్రవాద కార్యకలాపాలకు ఆజ్యం పోసే ప్రయత్నం ఎవరైనా చేస్తే నిరసనలు తప్పవంటూ కేంద్రాన్ని హెచ్చరించారు.

# ఏపీ కేబినెట్ సమావేశం కీలక నిర్ణయాలకు ఆమోద ముద్ర

**అమరావతి, అక్షిత ప్రతినిధి :**

ఏపీ కేబినెట్ సమావేశం కీలక నిర్ణయాలకు ఆమోద ముద్ర వేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన గురువారం మంత్రివర్గ సమావేశం రాష్ట్ర సచివాలయంలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా14 అంశాలపై చర్చ జరుగగా అన్నింటికీ ఆమోదం వ్యక్తం చేసింది. ముఖ్యంగా రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహకాల బోర్డు తెలిపిన రూ.1,82,162 కోట్ల పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పెట్టుబడుల వల్ల 2,63,411 మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశముందని వెల్లడించింది . అమరావతిలో రూ. 2,733 కోట్ల పనులకు, రామాయపట్నంలో బీపీసీఎల్ రిఫైనరీ నిర్మాణానికి, కాకినాడలో గ్రీన్ అమ్మోనియా ప్లాంట్ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. నంద్యాల, కడప, కర్నూల్ జిల్లాలో పవన, సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు.. రిలయన్స్ సంస్థ ఏర్పాటు చేసే 500 పీబీజీ ప్లాంట్లకు మంత్రివర్గం ఓకే చెప్పింది. అనకాపల్లి జిల్లా రాంబిల్లిలోని 106 ఎకరాల్లో పెట్టుబడులకు ఆమోదం తెలిపింది. సీఆర్‌డీఏ 44వ సమావేశంలో తీసుకున్న రెండు పనులకు మంత్రివర్గం ఆమోదించింది. మున్సిపల్ చట్టసవరణ ఆర్డినెన్స్‌కు, భవన నిర్మాణాలు, లేఔట్ల అనుమతుల జారీ అధికారాన్ని మున్సిపాలిటీలకు బదలాయించేలా చట్టసవరణకు అనుమతి ఇచ్చింది.

# పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీలో కొత్తగా 19 పోస్టుల ఏర్పాటు

పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీలో కొత్తగా 19 పోస్టుల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. తిరుపతిలో ఉన్న 50 పడకల ఈఎస్ఐ ఆస్పత్రిని వంద పడకలు, గుంటూరు జిల్లా పత్తిపాడు మండలంలో వంద పడకల ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణానికి ఏపీ కేబినెట్ సమ్మతించింది. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, మంత్రులు అనిత, అచ్చెన్నాయుడు, రామ్మోహన్, నారా లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నా వర్సిటీలో అత్యాచార ఘటనలో న్యాయ పోరాటం ఏదీ

**మీడియా దృష్టి ఆకర్శించేందుకు యత్నం**

**రాజకీయ పార్టీల తీఉపై మండిపడ్డ హైకోర్టు**

**చెన్నై, అక్షిత ప్రతినిధి :**

అత్యాచార ఘటనలో న్యాయం చేయాలన్న డిమాండ్ పక్కకు పోయి, రాజకీయ పోరాటాలు తెరపైకి వస్తున్నాయి. ఇలాంటి సందర్భాలపై మద్రాస్ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. అన్నాయూనివర్సిటీ ఘటనపై విచారణ సందర్భంగా హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. తమిళనాడు రాజధాని చెన్నైలోని అన్నా యూనివర్సిటీ క్యాంపస్‌లో విద్యార్థినిపై లైంగిక దాడి కేసు ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ కేసు దర్యాప్తులో పోలీసుల తీరు, రాష్ట్రంలో నెలకొంటున్న పరిణామాలపై మద్రాస్ హైకోర్టు గురువారం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ ఘటనను ఒక హెచ్చరికగా భావించకుండా రాజకీయం చేస్తున్నారని మండిపడింది. విద్యార్థినిపై లైంగిక దాడికి నిరసనగా ఆందోళన చేపట్టేందుకు పోలీసులు అనుమతి నిరాకరించారంటూ పట్టలి మక్కల్ కట్చి పార్టీ.. హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ పి.వేల్‌మురుగన్ నేతృత్వంలోని ధర్మాసనం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ పిటిషన్‌లో రాజకీయ కోణం తప్ప.. బాధితురాలికి న్యాయం చేయాలన్న తపన కనిపించడం లేదని వ్యాఖ్యానించింది. కేవలం మీడియా దృష్టిని ఆకర్షించేందుకు రాజకీయ పార్టీలు నిరసనలను ఉపయోగించుకుంటున్నాయని, అందులో నిజాయితీ ఉండటంలేదని జస్టిస్ వేల్‌మురుగన్ అన్నారు. ఈ సందర్భంగా మీడియాపైనా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి విషయాల్లో బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. అలాగని, సమస్యలను రిపోర్టు చేయడం సరికాదనడం తన ఉద్దేశం కాదని చెప్పారు. కొన్ని విషయాల్లో మీడియా అనుసరిస్తున్న పద్ధతి సరికాదని వ్యాఖ్యానించారు. ' కులం, మతం, స్త్రీ,పురుష వివక్ష తదితర అసమానతలు కొనసాగుతున్న ఈ కాలంలో జీవించి ఉండటం నాకు సిగ్గేస్తోంది. నిజంగా మనమంతా సిగ్గుపడాలి. గట్టిగా చెప్పాలంటే.. అలాంటి నేరాల్లో మనమంతా సహనిందితులమే' అని జస్టిస్ వేల్ మురుగన్ అన్నారు. అన్నా యూనివర్సిటీలో ఇంజినీరింగ్ చదువుతున్న ఓ విద్యార్థినిపై డిసెంబరు 23న రాత్రి జరిగిన లైంగిక దాడి తమిళనాట తీవ్ర చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. తన స్నేహితుడితో కలిసి వర్సిటీ ప్రాంగణంలో మాట్లాడుతుండగా అక్కడికి ఇద్దరు వ్యక్తులు వచ్చి..ఆమె స్నేహితుడిపై దాడికి పాల్పడ్డారు. అనంతరం ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డారు. ఆమెను ఫొటోలు తీసి, తమపై ఫిర్యాదు చేస్తే వాటిని సామాజిక మాధ్యమాల్లో పెడతామని బెదిరించారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY



## తెలంగాణ దిక్సూచి

శుక్రవారం, 3 జనవరి 2025 పేజీలు : 8

### హాస్టల్ విద్యార్థులకు వంద బెడ్ షీట్స్ పంపిణి




వార్త 8లో

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

## పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ 2025 మీడియా డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ ఎస్. హరీష్, దేవులపల్లి అమర్, ఐజేయు మాజీ అధ్యక్షులు, కే.విరాహత్ అలీ, టీయుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు, కె.రాంనారాయణ, టీయు డబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వై. నరేందర్ రెడ్డి, జాతీయ కార్యదర్శి, ...మిగతా 2లో





### ఘనంగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలు

వార్త 8లో



### తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

వార్త 8లో

### శ్రీశైలంలో... బిఆర్ఎస్ పూజలు



వార్త 2లో

# కేటీఆర్‌కు కొత్త వసంతపు శుభాకాంక్షలు

## మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి నల్లమోతు భాస్కర్ రావు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ఆంగ్ల నూతన సంవత్సరం - 2025 పురస్కరించుకొని మాజీ మంత్రులు కెటీ రామారావు, తన్నీరు హరీష్ రావు, గుంటకండ్ల జగదీష్ రెడ్డిలను హైదరాబాద్ లో వారి నివాసాలలో కలిసి మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ నల్లమోతు భాస్కర్ రావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బిఆర్ఎస్ పటిష్టత కోసం సమిష్టిగా కృషి చేద్దామని పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ సారధ్యంలో ముందుకు వెళ్ళి పార్టీని మరింత బలోపేతం చేయటానికి సంసిద్ధంగా ఉన్నామని తెలిపారు.







### ఈవ్ టీజింగ్, సోషల్ మీడియాపై విద్యార్థులకు అవగాహన

వార్త 8లో

# వంట కార్మికులకు ఇచ్చిన హామీ ప్రకారం రూ., 10 వేల వేతనం వెంటనే చెల్లించాలి

## ఏఐటియుసి యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్.



**మంగపేట, అక్షిత న్యూస్ :**

ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రంలో  గడ్డం భారతి అధ్యక్షతన ఎం ఆర్ సి, కార్యాలయం వద్ద జరిగిన పాఠశాల వంట కార్మికుల సమావేశం లో పాల్గొన్న తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ గారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటిన సందర్బంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అయిన రూ 10 వేల వేతనం, మెనూ చార్జీలు తరగతి తో సంబంధం లేకుండా ప్రతీ విద్యార్థికి రూ 25 చెల్లించాలని, కోడిగుడ్లు గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు అలాగే 22, సంవత్సరాలుగా స్వంత డబ్బులు పెట్టి పాఠశాలలో వంటలు చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తూ పెట్టిన పెట్టుబడి బిల్లులు వేతనాలు నెలల తరబడి పెండింగ్లో ఉన్నా వంటలు చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించే వంట కార్మికులను వారి సర్వీసు ధ్రుష్ట్యా తొలగించకుండా జిఓ విడుదల చేయాలని డిమాండ్ చేశారు, అలాగే కనీస వేతనాలు, డ్రెస్ కోడ్, పిఎఫ్,, ఈ ఎస్ ఐ, ప్రమాదాలు జరిగినప్పుడు పరిహారాలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, కల్పించాలని కోరారు అందులో భాగంగా గతంలో అనేక పర్యాయాలు ప్రభుత్వం ధ్రుష్టికి తీసుకు వెల్లడం జరిగినది అన్నారు కానీ ఇప్పటికీ పరిష్కారం కానందున వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అలా పరిష్కారం కాని ఎడల మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా వంటలు బందు చేసి సమ్మెకు వెల్లవలసి ఉంటుంది అన్నారు అనంతరం మండల నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది ఈకార్యక్రమంలో పాల్గొన్న వారు గడ్డం భారతి, జయమ్మ, లక్ష్మి, రాజకుమారి, తులసి,అమీన,రమణ, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి



(మొదటి పేజీ తరువాయి)

ఐజేయు, కె. సత్యనారాయణ, జాతీయ కార్యవర్గ సభ్యులు, ఐజేయు, కల్యాణి రాములు,  ఉప ప్రధాన కార్యదర్శి, టీయుడబ్ల్యూజే, కె. శ్రీకాంత్ రెడ్డి, కార్యదర్శి, టీయుడబ్ల్యూజే, యం. వెంకట్ రెడ్డి, కోశాధికారి, టీయుడబ్ల్యూజే, ఏ. రాజేష్, బి. కిరణ్, గౌస్ మోహియుద్దీన్, అనిల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, టీయుడబ్ల్యూజే, హెచ్ యూజే. అధ్యక్షులు, కార్యదర్శులు శిగా శంకర్ గౌడ్, హమీద్ షౌకత్ తదితరులు పాల్గొన్నారు.నూతన సంవత్సరం సందర్భంగా సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారికి గురువారం నాడు గృహ నిర్మాణ, సమాచార, స్టాంప్స్ రిజిస్ట్రేషన్ ఉన్నతాధికారులు మంత్రిగారికి శుభాకాంక్షలను తెలియజేశారు. స్టాంప్స్, రిజిస్ట్రేషన్ ఐజి  జ్యోతి బుద్ధ ప్రకాష్, హౌసింగ్ కార్పొరేషన్ వి.పి. గౌతమ్, సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ శ్రీ ఎస్. హరీష్ తదితర ఉన్నతాధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

విద్యార్థినులు బాగా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.గురువారం ఆమె నల్గొండ జిల్లా, కనగల్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థినిలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు, వారికి నోట్ పుస్తకాలు, పెన్నులు, చాక్లెట్లను పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ విద్యార్తినిలతో ముఖాముఖి మాట్లాడుతూ బాగా చదువుకోవాలని, జీవితంలో ఒక ఉన్నత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యసాధనకు కృషి చేయాలని చెప్పారు. కేజీబీవీ పాఠశాలతో పాటు, పరిసరాలను, వంటగది అన్నింటిని శుభ్రంగా ఉంచుకోవాలని, ముఖ్యంగా భోజనం నాణ్యతగా ఉండాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిన ప్రకారం మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలని, భోజనం నాణ్యతగా ఉండాలని,  విద్యార్థినిలకు గుణాత్మక విద్యను అందించాలని ఆమె సూచించారు.కాగా ఈ కేజీబీవీలో సుమారు 230 మంది విద్యార్థినులు ఉండగా, తరగతి గదుల కొరత ఉందని,గతంలో పాఠశాల సందర్శన సందర్భంగా గమనించిన జిల్లా కలెక్టర్ పై భాగంలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని చెప్పడమే కాకుండా, అదనపు తరగతి గదులను మంజూరు చేయించినట్లు తెలిపారు. త్వరలోనే అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని ప్రారంభిస్తామని ఆమె




తెలిపారు.జిల్లా కలెక్టర్ వెంట తహసిల్దార్ పద్మ ,ఎంపీఓ సుమలత, ఎంఈఓ పద్మ తదితరులు ఉన్నారు.



# శ్రీశైలంలో... బిఎల్ఆర్ పూజలు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి తనయులు నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి జన్మదిన సందర్భంగా శ్రీశైలం శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి సన్నిధిలో గురువారం మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ప్రత్యేక పూజలు చేశారు. ఆయన కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో ఉండాలని వారి పార్లమెంట్ నియోకవర్గ పరిధిలో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ రాజకీయాల్లో ఉన్నత స్థానాలకు చేరాలని, అలాగే మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామి వారిని కోరుకుంటూ దర్శించుకున్నానన్నారు.



# చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించినందుకు హర్షం

## టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి జహీర్ ఆజాద్

**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి:**



ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో గల టీఎస్ యుటిఎఫ్ కార్యాలయంలో గురువారం రోజు టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్, సంయుక్తంగా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువులతల్లి సావిత్రిభాయ్ పూలే జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఎంతో కాలం గా డిమాండ్ చేస్తూ ,ప్రతి సంవత్సరం అనేక చోట్ల కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తుంది . నూతన ప్రభుత్వం సావిత్రి భాయి పూలే విద్యారంగానికి చేసిన కృషిని,మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా సమాజంలో మహిళా విద్య కొరకు అనేక ఛీత్కారాలను ఎదుర్కొని ,మొక్కవోని ధైర్యంతో మహిళాభ్యున్నతికి కృషి చేసిన వారి జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం పట్ల వారు హర్షం ప్రకటిస్తున్నాం.ఇది నిజంగా మహిళాభ్యున్నతి కోసం కృషిచేసిన వారికి గుర్తింపు నివ్వడం ద్వారా టీఎస్ యుటిఎఫ్ ఇబ్రహీంపట్నం మండల శాఖ తరపున ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు.

# జిల్లా సమగ్రాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తోడ్పాటునందించాలి...!

## పుష్పగుచ్ఛాలు వద్దు... విద్యార్థులకు ఉపయోగపడే దుప్పట్లు, నోటు పుస్తకాలు బెటర్...!!

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!!

## జిల్లా పాలనాధికారికి నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువ...!!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ జిల్లా సమగ్రాభివృద్ధిలో తోడ్పాటు నందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆకాంక్షించారు. గురువారం, కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్ లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ మన్సూర్, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, తహసీల్దార్ లు, వివిధ సంఘాల బాధ్యులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, తదితరులందరూ కలిసి జిల్లా కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరి జీవితాల్లో సుఖ సంతోషాలు కలగాలని, ఆయురారోగ్యాలతో చేపట్టే ప్రతి పనిలో విజయవంతం కావాలని కోరుకుంటున్నానని వెల్లడించారు.ఈ ఏడాది మరింత మెరుగైన అభివృద్ధికి కృషి చేస్తామని, జిల్లా అభివృద్ధికి అందరూ సమన్వయంతో ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థులకు దుప్పట్లు, నోటు బుక్కులు, పెన్నుల అందజేత...! నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు. తన వద్దకు శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన వారి నుంచి పుష్పగుచ్ఛాలు, స్వీట్ లకు బదులుగా దుప్పట్లు, నోటు పుస్తకాలు, పెన్నులు, జామెట్రీ బాక్సులను స్వీకరించారు.ముందుగానే కలెక్టర్ పిలుపునివ్వడంతో విశేష స్పందన లభించింది. ఈ మేరకు క్యాంపు కార్యాలయానికి వచ్చిన వారంతా ఆయా వస్తువులతో పెద ఎత్తున వెల్లువలా తరలి వచ్చారు. వారందరి నుంచి స్వీకరించిన ఆ వస్తువులను సంక్షేమ పాఠశాలలు, వసతి గృహాల విద్యార్థులకు పంపిణి చేయవలసిందిగా సంబంధిత అధికారులను కలెక్టర్





ఆదేశించారు. నూతన సంవత్సరం సందర్భంగా విద్యార్థులకు అండగా నిలబడిన వారందరికీ జిల్లా యంత్రాంగం తరపున కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఘనపూర్ (స్టేషన్) ఆర్డీవో వెంకన్న, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ హనుమాన్ నాయక్, బీసీ సంక్షేమ అధికారి రవీందర్, జీసీడీఓ గౌసియా బేగం, తదితరులు పాల్గొన్నారు.



# పట్టణ కేంద్రంలో ఘనంగా జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి జన్మదిన వేడుకలు

## భారీగా తరలిన అభిమానులు

**చేర్యాల జనవరి 2 అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా, గురువారం చేర్యాల పట్టణంలో ని అంబేద్కర్ చౌరస్తా వద్ద చేర్యాల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు వేడుకలను ఘనంగా నిర్వహించారు. మొదట ప్రతాప్ రెడ్డి కొమురవెల్లి మల్లికార్జున స్వామిని దర్శించుకుని చేర్యాలకు చేరుకొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, నాయకులు బర్డే ఏర్పాటు చేసిన వేడుకల్లో పాల్గొని, ప్రతాప్ రెడ్డి పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి అభిమానుల అందరితో కలిసి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ తన పుట్టినరోజు సందర్భంగా వేలాది సంఖ్యలో హాజరై తనకు శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం చేర్యాల ఏఎంసీ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకట చారి ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు దుస్తులను పంపిణీ చేసినారు. తర్వాత చేర్యాల మండల పట్టణ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేర్యాల మండల అధ్యక్షులు కొమ్ము రవి, పట్టణ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు



మంజ మల్లేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి పూర్మా ఆగంరెడ్డి, మంచాల చిరంజీవులు, మాజీ జడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ బందిగా రాకేష్ కృష్ణ, చెట్కూరి కమలాకర్, నాయకులు అందే నాని, కర్క సంతోష్ రెడ్డి, భూమని బాలరాజు, మహేందర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ నాయకులు వంగ జయ, తోళ్ల రాజేశ్వరి, విజయ, సందిటి లక్ష్మీ,పార్వతి, చల్ల లత, మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సీనియర్ నాయకులు, కౌన్సిలర్లు, సోషల్ మీడియా అధ్యక్షులు, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# కొమ్మూరి ప్రతాపరెడ్డి జన్మదినోత్సవ సందర్భంగా...! విజయవాడ కనకదుర్గమ్మకు ప్రత్యేక పూజలు...!!





## కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొట్టు గణపతి...!!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం నక్కవానిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బొట్టు గణపతి విజయవాడ కనకదుర్గమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొమ్మూరి ప్రతాప్ రెడ్డి జన్మదినోత్సవ సందర్భంగా బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి ఆదేశాల మేరకు... యువ నాయకుడు బొట్టు గణపతి... విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకుని... కొమ్మూరి ప్రతాపరెడ్డి పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించి... దుర్గమ్మ ఆశీస్సులు ప్రతాపరెడ్డికి ఉండాలని మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొమ్మురి ప్రతాప్ రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని, వారి నాయకత్వంలో జనగామ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని... విజయవాడ కనకదుర్గ మ్మ ఆశీస్సులు కొమ్మూరి ప్రతాపరెడ్డికి ఉండాలనీ మొక్కులు చెల్లించారు.

# శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

## హాజరైన బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు క్యా మ మల్లేష్, మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి:**

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో సింగమలై సన్నిధానంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ, ఇరుముడి కార్యక్రమంలో భాగంగా అన్నదాన ప్రభువు జైన్ శ్రీరామ్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు 1200 మంది భక్తజనం పాల్గొన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో భాగంగా గురు స్వాములు చందు నగర్ స్వామి ఆధ్వర్యంలో ఇరుముడి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కంచ కట్ల భాస్కర్ గురుస్వామి, మడుపు శివ సాయి గురుస్వామి, ముత్యాల రమేష్ సాగర్, మహేష్ సాగర్, ముదిగొండ నరసింహ, 25 మంది అయ్యప్ప స్వామి మాలధారణ చేసిన స్వాములు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, అదిభట్ల మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు పల్లె గోపాల్ గౌడ్, ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్ పర్సన్ కప్పరి స్రవంతి చందు, వైస్ చైర్మన్ బర్ల మంగమ్మ జగదీశ్వర్, కౌన్సిలర్ మంద సుధాకర్, జెర్కోనీ బాలరాజ్, బిఆర్ఎస్ జిల్లా విభాగం నాయకులు నిట్టు జగదీష్ లను గురు స్వాములు శాలువా సన్మానించారు.





# ఘనంగా జనహృదయనేత కొమ్మూరి ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలు...!

## జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్...!!



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

గురువారం రోజున ప్రియతమ నాయకులు, జనగామ అభివృద్ధి ప్రదాత, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, జనగామ నియోజకవర్గం ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా... జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో గురువారం ఓం సాయి గార్డెన్స్ లో వారాహి హాస్పిటల్ వారి సహకారంతో






మెగా హెల్త్, బ్లడ్ క్యాంప్... నిర్వహించి... స్థానిక రైల్వే స్టేషన్ ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి విచ్చేశారు. పిసిసి సభ్యులు, జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు, వివిధ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, వార్డు అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేసారు.



# ట్రావెల్ రంగంలో దాదాపు 25 సంవత్సరాలుగా తెలుగు,కన్నడ రాష్ట్రాల ప్రజలకు అపార సేవలు అందిస్తున్న ఆర్వి టూర్స్ అండ్ ట్రావెల్స్.

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

ట్రావెల్ ఎక్స్పో-2025 మెగా మేళాను 16 డిసెంబర్ 2024 నుండి 31 జనవరి 2025 వరకు హైదరాబాద్ ,బెంగుళూరు,విజయవాడ ,విశాఖపట్నం ,తిరుపతి ,కరీంనగర్ , ప్రొద్దుటూరులో దాదాపు 45 రోజులపాటు నిర్వహించనున్న ఈ మేళాలో కష్టమర్లకు అతి తక్కువ ధరలలో దాదాపు వందకు పైగా దేశీయ- విదేశీయ టూర్లపై బంపర్ ఆఫర్లను ప్రకటించింది .అంతే కాకుండా ఎక్స్పోలో ముందుగా టూర్ బుక్ చేసుకున్నవారికి లక్కీడిప్ ద్వారా పదిమంది విజేతలను కూడా ప్రకటించి ఉచిత టూర్లను అందించనున్నట్లు సంస్థ అధినేత ఆర్.వి రమణ తెలిపారు. కష్టమర్ల కోసం సరికొత్త డిజైన్ చేసిన దేశీయ టూర్ ప్యాకేజీల పై 10% తగ్గింపు, అంతర్జాతీయ టూర్ ప్యాకేజీలపై 5% భారీ డిస్కౌంట్స్ కల్పిస్తుంది .లక్కీ డిప్ విజేతలకు 1 వ బహుమతి:యూరప్ టూర్ , 2 బహుమతి : దుబాయ్ టూర్,3 బహుమతి : శ్రీలంక టూర్ , 4 బహుమతి :బ్యాంకాక్ టూర్ ,5 బహుమతి :శ్రీనగర్ టూర్ , 6 బహుమతి : చార్ధామ్ టూర్ ,7 బహుమతి : తమిళనాడు టూర్, 8 వ బహుమతి : కర్ణాటక టూర్ ,9వ బహుమతి : ఒరిస్సా టూర్ ,10 వ బహుమతి : కాశీ -అయోధ్య ..టూర్లను బహుమతిగా అందించనున్నారు .2025 లో వచ్చే మహాకుంభమేళా , సరస్వతీ పుష్కరాలను యాత్రికులు సౌకర్యవంతంగా చేసుకునేలా అద్భుత ఏర్పాట్లతో అందరికి అందుబాటులో ఉండే ధరలలో టూర్ ప్యాకేజీలను సిద్ధం చేశామని




ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరని తెలిపారు .దేశంలో ఎవ్వరు ఇవ్వలేని విధంగా సామాన్యుడికి సైతం అందుబాటులో ఉండేలా ప్రతి ఒక్కరు కాశీ -అయోధ్య యాత్ర దర్శన భాగ్యాన్ని పొందాలనే సదుద్దేశంతో ఈ ఎక్స్పో లో స్పెషల్ డిస్కౌంట్ ఆఫర్లను కలిపిస్తున్నామని తెలిపారు .కాశీ- అయోధ్య 3 నైట్స్ 4 డేస్ యాత్ర కేవలం 19 ,999 రూపాయలకే విమానంలో వెళ్లి వచ్చేలా,అలాగే దేశీయ టూర్ బడ్జెట్లో విదేశి టూర్ ను అందించాలన్న సంకల్పంతో బ్యాంకాక్ - పట్టాయ 4 నైట్స్ 5 డేస్ టూర్ కేవలం 33,999 రూ.కు మాత్రమే అందిస్తున్నారు . కావున ఈ ఎక్స్పో కు ప్రతి ఒక్కరు విచ్చేసి ఈ అద్భుత అవకాశాన్ని తప్పక సద్వినియోగం చేసుకోగలరని సంస్థ అధినేత ఆర్.వి రమణ కోరారు

# ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనానికి నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయాలి

### పిఆర్టియు ఇబ్రహీంపట్నం మండల శాఖ



**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి:**

ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనానికి వినియోగించే బియ్యం నాణ్యమైన బియ్యం సరఫరా చేసేవిధంగా చర్యలు తీసుకోగలరని ఇబ్రహీంపట్నం మండల తాసిల్దార్ సునీతకి పిఆర్టియు ఇబ్రహీంపట్నం మండల శాఖ పక్షాన వినతి పత్రం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు డాక్టర్ వరకాల పరమేష్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, రాష్ట్ర, జిల్లా మండల బాధ్యులు సుదర్శన్ రెడ్డి, జమీర్, ప్రదీప్ రెడ్డి, మురారి, ఆనంద్ కుమార్ పాల్గొన్నారు.

# ఎంపీపీ ఎస్ రాయపోల్ లో ఆర్ బి ఎస్ కే వైద్య బృందం

### విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేసిన వైద్యులు





**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి:**

ఇబ్రహీంపట్నం మండలంలోని ఎంపీపీ ఎస్ రాయపోల్ పాఠశాలలో గురువారం రోజు ఆర్ బి ఎస్ కే వైద్య బృందం సందర్శించారు. ఇందులో భాగంగా ఆర్ బి ఎస్ కే వైద్య బృందం విద్యార్థినీ విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అదేవిధంగా కొంతమంది విద్యార్థిని విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు ఉంటే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇబ్రహీంపట్నం, ప్రభుత్వ ఈఎన్టీ కోటికి వెళ్ళమని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ బి ఎస్ కే వైద్య బృందం సభ్యులు అజీమ్,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరుణ, భాగ్యశ్రీ పాల్గొన్నారు.

# జనవరి 4న ఖమ్మంలో జాబ్ మేళా

### -జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ రంగం అయిన క్రెడిట్ యాక్సెస్ గ్రామీన్ లిమిటెడ్ కంపెనీలో ట్రైనీ కేంద్ర మేనేజర్ గా ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 4న శనివారం ఉదయం 10.00 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ. టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 50 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఎంపిక కాబడిన వారికి 12 వేల నుండి 17 వేల వరకు వేతనం ఉంటుందని, 18 నుండి 28 సంవత్సరాల వయస్సు గల పురుషులు 18 నుండి 35 సంవత్సరాల మహిళ అభ్యర్థులు అర్హులని ఎస్ఎస్సి ఇంటర్ ఐటిఐ ఏదేని డిగ్రీ పాస్ ఫెయిల్ అయిన వారు డ్రైవింగ్ లైసెన్స్ ఉన్నవారు తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# 10టీవీ నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన డిసి.పి...

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బాలనగర్ జోన్ డిసిపి సురేష్ కుమార్.చేతుల మీదుగా 10టీవీ నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ 10 టీవీ యాజమాన్యం సిబ్బందికి10టీవీ ప్రేక్షకులకు మరియు కుత్బుల్లాపూర్ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల శాంతి భద్రతల విషయంలో 10 టీవీ తమ వంతు బాధ్యత నేరవేరుస్తుందని బాలానగర్ డిసిపి సురేష్ కుమార్ అన్నారు.క్యాలెండర్ ఆవిష్కరించిన ఈ.కార్యక్రమంలో దుండిగల్ పురపాలక పరిధి బహదూర్ పల్లి గ్రీన్ హిల్స్ కాలనీ వైస్ ప్రెసిడెంట్ బీరయాదవ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు...



# క్యాలెండర్ ఆవిష్కరించిన డిఎంహెచ్ఓ

**వరంగల్ , అక్షిత బ్యూరో:**

వరంగల్ జిల్లా డీ.ఎం.అండ్.హెచ్.ఓ. డాక్టర్.బీ.సాంబశివరావు చేతుల మీదగా యూ.పీ.హెచ్.సి.2025 సంవత్సరము క్యాలెండర్ ను యు పి హెచ్ సి ఉద్యోగులు గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్స్ జిల్లా ప్రెసిడెంట్ జన్ను కొర్నాల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జిల్లా కోశాధికారి రామ రాజేష్ ఖన్నా, జాయింట్ సెక్రటరీలు డీ.సప్న, నూకల అంజి ,ఎం. శ్రీనివాస్ బాబు,వైస్ ప్రెసిడెంట్ ఏకుల చిరంజీవి, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఆచంట అభిషేక్, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నూర సంపత్ కుమార్ తదితరులు క్యాలెండర్ ఆవిష్కరణ లో పాల్గొన్నారు.



# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, కొమిరిశెట్టి ఫౌండేషన్ వారి ముగ్గుల పోటీలు..

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..



మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలే పండుగలు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కారించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలో గల 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ మరియు 5 ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా ఈరోజు చందానగర్ డివిజన్ పరిధిలో గల వెంకటాద్రి కాలనీ నందు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా , ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవులు మాట్లాడుతూ "పరిశుభ్రత, ఆరోగ్యం, అలంకరణల మేళవింపే ముగ్గులు"అని అన్నారు. ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుంది. పట్టణీకరణ నేపథ్యంలో అపార్టుమెంట్ల సంస్కృతి పెరిగిన తరువాత భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్నాయి. నేటి యువతరం మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలు కొనసాగించేందుకై ఈ పోటీలు నిర్వహిస్తున్నాము అని అన్నారు. ఈ ముగ్గుల వలన పరిసరాలు పరిశుభ్రతగా ఉంటాయి. గోమయంతో కళ్ళాపి జల్లి బియ్యపు పిండితో ముగ్గులు వేయడం వలన బియ్యపు పిండి తినడానికి చీమలు చేరతాయి. ఆ విధంగా చీమలు క్రిమి కీటకాదులు ఇంటి లోనికి రాకుండా అడ్డుకుంటాయి. ఈ ముగ్గులు వేసే ప్రక్రియలో మహిళలు అనేక శరీర భంగిమలలో పనిచేయవలసి ఉటుంది. ఈ వ్యాయామ ప్రక్రియ వలన మహిళలలో అనేక గర్భకోశ వ్యాధులు రాకుండా ఉండేందుకు అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. కావున ప్రతి మహిళ కూడా ప్రత్యేకించి ఈ ధనుర్మాసం మొత్తం నెలరోజులు అత్యంత ఉత్సాహంగా వేకువ ఝామున లేచి ముగ్గులు వేయడం ప్రారంభిస్తారు అని అన్నారు. పోటీలలో విజేతల ఎంపికలో శ్రీమతి తాటిచర్ల వరలక్ష్మి, శ్రీమతి అనూషా జడ్జీలుగా వ్యవహరించారు. ఈ పోటీలలో 25 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకురాలు శ్రీమతి కుమారి మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యురాలు ఉమా చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ యూనియన్ సోదరుల కి అండ గా ఉంటాం .. బాలింగ్ గౌతమ్ గౌడ్..




శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..

శేరిలింగంపల్లి పరిధిలో నూతనంగా శేరిలింగంపల్లి ఆటో గూడ్స్ కెరీర్ డ్రైవర్స్ యూనియన్ కమిటీ ఏర్పాటు చేశారు. అలాగే శేరిలింగంపల్లి లో ఉన్న ప్రతి ఆటో స్టాండ్ కి నూతన అధ్యక్షులు ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బాలింగ్ గౌతమ్ గౌడ్ పాల్గొన్నారు.నూతన ఎన్నుకున్న ఆటో స్టాండ్ అధ్యక్షులు కు శుభాకాంక్షలు తెలిపారు అలాగే నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం తరుపున వారికి సహాయ సహకారాలు అందించడానికి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పి.ఎ.సి ఛైర్మెన్ అరికేపూడి గాంధీ సహాయ సహకారాలతో పని చేస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో .ప్రెసిడెంట్ ఎం. డి ఫిరోజ్ . జనరల్ సెక్రెటరీ ఫహీద్ అలీ వైస్ ప్రెసిడెంట్ అయ్యూబ్ , రాజు ముదిరాజ్ సయ్యద్ కరీం గచ్చిబౌలి,మహ్మద్ బాబా గచ్చిబౌలి,అయూబ్ ఓల్డ్ హాఫీస్ పెట్ , సలీం మియాపూర్ ఎక్స్ రోడ్ , షేరు మియాపూర్. హనీఫ్. వహీద్ శ్రీదేవి థియేటర్ శీను రాథోడ్ శ్రీదేవి థియేటర్ లక్ష్మణ్ గచ్చిబౌలి, ఖలీల్ లింగంపల్లి రైల్వే స్టేషన్ అమీర్ హాఫీజ్ పేట్,ఆదిల్ అమీన్పూర్, అంజి మియాపూర్ %ఴ% రోడ్ ల నుండి పాల్గొన్నారు.

# కుటుంబ సమగ్ర సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు సీసీఎల్ స్ మంజూరు కొరకై అటెండెన్స్ సర్టిఫికెట్స్ ఇవ్వాలి ౧- పి ఆర్ టి యు ఇబ్రహీంపట్నం మండల శాఖ



ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి:

ఇబ్రహీంపట్నం మండలంలోని వివిధ గ్రామాలలో నవంబర్ నెలలో కుటుంబ సమగ్ర సర్వే లో పాల్గొన్న ప్రాథమిక ఉపాధ్యాయులకు ( సిసిల్ స్ కొరకై )సెలవు దినాలలో పనిచేసినందుకు గాను అటెండెన్స్ సర్టిఫికెట్స్ ఇవ్వగలరని మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో కార్యాలయ సూపర్డెంట్ జంగయ్యకి పిఆర్టి యు ఇబ్రహీంపట్నం మండల శాఖ పక్షాన గురువారం రోజు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు డాక్టర్ వరకాల పరమేష్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, రాష్ట్ర, జిల్లా మండల బాధ్యులు సుదర్శన్ రెడ్డి, జమీర్, ప్రదీప్ రెడ్డి, మురారి, ఆనంద్ కుమార్ పాల్గొన్నారు.

# కోదండ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మర్రి నిరంజన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి:

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రైతు కమిషన్ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే ముదిరెడ్డి కోదండ రెడ్డికి గురువారం రోజు తన నివాసంలో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన టిపిసిసి సభ్యులు, ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో యాచారం మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు దేంది రామ్ రెడ్డి ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి, కమలాకర్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతికి ఆర్టీసి నుంచి ప్రత్యేక బస్సులు

## కొత్త బస్టాండ్‌లో అభివృద్ధిపనులపరిశీలించినఆర్ఎం

## జానిరెడ్డి

సూర్యాపేట,అక్షిత ప్రతినిధి:

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ప్రజల ప్రయాణానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా 400ల ప్రత్యేక బస్సు సర్వీసులనునడపనున్నట్లు ఆర్టీసీ ఆర్ఎం జానిరెడ్డి అన్నారు. గురువారం సూర్యాపేట కొత్త బస్టాండ్లో చేపట్టిన బస్టాండ్ ఆవరణ ఫ్లోరింగ్తో పాటు మహాలక్ష్మి టాయ్లెట్స్ నిర్మాణ పనులను ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు. సంక్రాంతి పండుగకు సూర్యాపేట నుంచి హైద్రాబాద్, నల్లగొండ, మిర్యాలగూడెం పట్టణాలకు ప్రత్యేక సర్వీసులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆర్టీసీ ఆధ్వర్యంలో అన్ని ఆర్టీసీ డిపోల్లో రోడ్డు బద్రత వారోత్సవాలు నిర్వహిస్తూ ఆర్టీసి సిబ్బందికి అవగాహన కల్పిస్తున్నామన్నారు. సాధ్యమైనంత వరకు అన్ని గ్రామాలకు ఆర్టీసి బస్సు వెళ్ళేలా డ్రైవర్ల ఫిట్మెంట్ అనంతరం విడుతల వారీగా గ్రామాలకు నూతన సర్వీసులను ఏర్పాటు చేస్తామని తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రయాణీకులు ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకొని భద్రతతో కూడిన సురక్షిత ప్రయాణంచేసితమస్వగ్రామాల కుచేరుకోవాల్సిందిగా కోరారు. ఆయన వెంట డిపో మేనేజర్ సురేందర్, సీఐ సైదులు, ఎఈ కిరణ్, ఎల్బీ ప్రభాకర్, ఆర్.వి.సింగ్, వెల్ఫేర్ బోర్డు సభ్యులు యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు



# నేడే భారతీయ తొలి ఉపాధ్యాయురాలు వీరనారి సావిత్రిబాయి పూలే జయంతి

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా వీర నారీమణుల కార్యాలయం ఆవరణలో జనవరి 3 న భారతీయ తొలి ఉపాధ్యాయురాలు వీరనారి సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహిస్తున్నట్లు సావిత్రీ బాయి పూలే ఆశయ సాధన సమితి అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్రబాయి తెలిపారు. సావిత్రిబాయి పూలే జయంతి సభను జయప్రదం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. కార్యకర్తలు బహుజన కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ జయంతిని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు అదేవిధంగా వారు మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే నిజమైన భారతీయ స్త్రీ తత్వానికి ప్రతీక. ఆమె కేవలం సంఘ సంస్కర్త. రచయిత్రి మాత్రమే కాదూ. ఆమె భారతీయ తొలి మహిళా ఉపాధ్యాయుల్లో ఒకరు. స్త్రీ సాధికారత అసమానతలకు విద్య ఒక్కటే పరిష్కారం అని నమ్మిన దార్శనికురాలు ఆమె సావిత్రిబాయి పూలే 1831 లో జనవరి 3వ తేదీన మహారాష్ట్ర రాష్ట్రంలోని సతారా జిల్లాలో గల నయాగావ్ గ్రామంలో జన్మించారు. ఆధునిక భారతేదశ చరిత్రలో రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ బహుజన రాజ్య స్థాపన ఉ



ద్యమకారుడు కాన్షీరాం వంటి ఎందరో చరిత్ర సృష్టించిన చరిత్రాత్మక వ్యక్తులకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన జ్యోతి బాపూలే (భర్త)తో కలిసి కులమతాలకు అతీతంగా నిమ్మ వర్గాల అభివృద్ధి అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం ఒనర్చిన సావిత్రిబాయి పూలే చరితార్థురాలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు భూక్య జ్యోతి కార్యదర్శి కె స్పందన తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆకునూరులో కొమ్మూరి జన్మదిన వేడుకలు



**చేర్యాల జనవరి 2 అక్షిత ప్రతినిధి:**

జనగామ డీసీసీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి జన్మదిన సందర్భంగా, గురువారం చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామంలో కచ్చిరు వద్ద కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఆకుల రాజు గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్ల పంపిణీతో కొమ్మూరి ప్రతాపరెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పార్టీ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మదీనా తుల్ ఉలూమ్ మదర్సా స్వర్ణోత్సవాలు జయప్రదం చేయాలి

## జనవరి 4,5 న పూర్వ విద్యార్థుల సమ్మేళనం బహిరంగ సభ.

## మౌలానా అబ్దుల్ ఖాద్రి రాషాది మౌలానా అహ్మద్ నద్వి

**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడ పట్టణ పరిధిలోని దుర్గాపురం లో గత 50 ఏళ్లుగా ఆధ్యాత్మికంగా, సామాజికంగా విరాజిలుతున్న మదీనా తుల్ ఉలుమ్ మదర్సా స్వర్ణోత్సవాలను జనవరి 4,5 తేదీల్లో జయప్రదం చేయాలని విద్యాసంస్థ వ్యవస్థాపకులు మౌలానా అబ్దుల్ ఖాద్రీ రషాది, మౌలానా అహ్మద్ నద్వి లు పిలుపునిచ్చారు. గురువారం మదర్సాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పేద విద్యార్థులకు ఆధ్యాత్మిక విద్యతోపాటు సాధారణ విద్యను కూడా ఎటువంటి ప్రభుత్వ సహాయం లేకుండా గత 50 ఏళ్లుగా నిర్వహిస్తున్నామని నాటినుండి నేటి వరకు వందలాది మంది పేద విద్యార్థులు ఆధ్యాత్మిక గురువులుగా ఉర్దూ ఉపాధ్యాయులుగా ప్రభుత్వ ఉద్యోగాలుగా ఉన్నత స్థానాలకు ఎదిగారన్నారు. ఉచిత విద్యతో పాటు ఉచిత వసతి సదుపాయాలను కల్పించామన్నారు స్వర్ణోత్సవాల సందర్భంగా 50 ఏళ్లుగా పాఠశాల నుండి హాఫీస్ కోర్సులు పూర్తి చేసిన వారికి ధ్రువీకరణ పత్రాలతో పాటు సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జనవరి 4న పూర్వ విద్యార్థుల సమ్మేళనము సన్మాన కార్యక్రమం జనవరి 5వ తేదీన భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. వివిధ ప్రాంతాల నుండి బహిరంగ సభకు దేశ నలుమూలల నుంచి ఆధ్యాత్మిక గురువులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. పాఠశాల పూర్వ విద్యార్థులతో పాటు ఆధ్యాత్మిక గురువులు ముస్లిం సహెూదరులు ఈ వేడుకలలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జనరల్ సెక్రటరీ మౌలానా అహ్మద్ నద్వి, మౌలానా హమీద్, షేక్ నిజాం, అబ్దుల్ ఖాదిర్, ఊబేద్ రహమాన్, రఫిక్ ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.







# కొమ్మూరి ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలు



**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి



ప్రతాప్ రెడ్డి జన్మదినము సందర్భంగా, గురువారం కొమురవెల్లి మండల కేంద్రంలో శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు మహదేవుని శ్రీనివాస్, ఆధ్వర్యంలో వేద పాఠశాల విద్యార్థులకు పండ్లు పంపిణీ చేసి కేక్ కట్ చేయడంజరిగింది. కొమ్మూరి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీసభ్యులు,ఆలయ ధర్మకర్తలు,జిల్లా కాంగ్రెస్ నాయకులు, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు,మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ఇందిరమ్మకమిటీ సభ్యులు,పార్టీ సీనియర్ నాయకులు,మండల మహిళా నాయకులు,కార్యకర్తలు అభిమానులుపాల్గొన్నారు.

# ఘనంగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలు

**చేర్యాల(దులిమిట్ట) జనవరి 2 అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి జన్మదినము సందర్భంగా, గురువారం దూలిమిట్ట మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోల సాయిలు గౌడ్ ఆధ్వర్యంలో,కేక్ కటింగ్ చేసి కొమ్మూరి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో మద్దూర్ ఉమ్మడి మండల మాజీ జడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డి, మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు చల్ల లతా రెడ్డి, మహిళా ఉపాధ్యక్షురాలు అనిత, దూలిమిట్ట గ్రామ శాఖ అధ్యక్షులు అనిల్ గౌడ్, మైనారిటీ అధ్యక్షులు ఎండి రఫీ, జిల్లా నాయకురాలు భాగ్యలక్ష్మి, జనగామ జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ చట్కూరి కమలాకర్, మరియు ధూళిమిట్ట మండల ఉపాధ్యక్షులు, మండలంలోని గ్రామ శాఖ అధ్యక్షులు , ముఖ్య నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నరు.

# తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఖమ్మం జిల్లా వాల్ క్యాలెండర్ మరియు టేబుల్ క్యాలెండర్ ని ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ కార్యదర్శి మోదుగు వేలాద్రి హౌస్ బిల్డింగ్ సొసైటీ జిల్లా కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్ జిల్లా కార్యవర్గ సభ్యులు వై మంజుల శారద నాగేంద్ర కుమారి రాంబాబు ఏడి శ్రీనివాసరావు జిల్లా టూరిజం ఆఫీసర్ సుమన్ చక్రవర్తి రాంబాబు మెడికల్ శ్రీనివాసరావు డీపీవో ఆశాలత ఎస్ వి ఎస్ నరసింహం తదితరులు పాల్గొన్నారు.

# ఈవ్ టీజింగ్, సోషల్ మీడియాపై విద్యార్థులకు అవగాహన

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

షీ టీం ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలోని అశోక్ నగర్ లో గల గోల్కొండ స్కూల్లో ఈవ్ టీజింగ్, సోషల్ మీడియాపై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని షీ టీం ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. అనంతరం షీ టీం ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులకు డ్రగ్స్ ఎవర్నెస్, ఈవ్ టీజింగ్, సోషల్ మీడియా, మహిళలపై జరుగుతున్న ఘటనలపై విద్యార్థులకు సూచనలు చేశారు. విద్యార్థులు ఎక్కువగా ఈ మధ్యకాలంలో ఫోన్లకు అడిక్టవుతున్నారని ఫేస్బుక్, ట్విట్టర్, ఇంస్టాగ్రం వల్ల ఇబ్బందులు కలుగుతాయని, తెలియని నెంబర్ల నుండి కాల్స్ వస్తే ఎత్తకూడదని సూచించారు. విద్యార్థులు ఆత్మ రక్షణ కోసం కరాటే, బాక్సింగ్, జూడో వంటి ఆటలను నేర్చుకుంటే తమకు తాను రక్షించుకోవచ్చన్నారు. విద్యార్థులు డ్రగ్స్ కు ఆల్కహాలకు బానిసలు కావద్దన్నారు. ఎవరైనా ఇబ్బందులకు గురిచేసిన, సోషల్ మీడియాలో జరుగుతున్న మోసాల గురించి విద్యార్థులకు తెలియజేస్తూ పోలీస్100 కాల్ ఉపయోగాలు పై విద్యార్థులకు తెలిపారు. కార్యక్రమంలో షీటీం ఎ ఎస్ఐ ఎంకె. షరీఫ్, పోలీస్ సిబ్బంది, పాఠశాల కరస్పన్డెంట్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# హాస్టల్ విద్యార్థులకు వంద బెడ్ షీట్స్ పంపిణి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠికి అందజేసిన మిర్యాలగూడ రైస్ మిల్లర్స్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



నూతన సంవత్సరం -2025 సందర్భంగా గురువారం నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠికి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, మిర్యాలగూడ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, కార్యదర్శి బి.వెంకటరమణ చౌదరిలు మొక్కను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హాస్టల్ విద్యార్థులు చలికాలంలో ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా తమ వంతు చేయూత నందించేందుకు గాను మిల్లర్స్ అసోసియేషన్ నుంచి 100 బెడ్ షీట్లను అందజేశారు. కార్యక్రమంలో నల్గొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వెంకటేశ్వర్లు ఉన్నారు. అనంతరం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం ఎం.నారాయణ్ అమిత్, తహసిల్దార్ ఎన్. హరిబాబులకు బొకేలను అందజేసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు.

# జనగామ అభివృద్ధి ప్రదాత...





## కొమ్మూరి ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలు...!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి జన్మదిన వేడుకలు... బచ్చన్నపేట మండల కేంద్రంలో మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు. అభిమానుల మధ్యన... పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. జనగామ జిల్లాలో ప్రజల మధ్యన ఉంటూ... ప్రజా సమస్యలపై అనునిత్యం పర్యవేక్షిస్తూ... జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న... అభివృద్ధి ప్రదాత కొమ్మూరి ప్రతాపరెడ్డి మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని... కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లగొని బాలకిషన్ గౌడ్, జంగిటివిద్యనాథ్, మండల మహిళా అధ్యక్షురాలు అమ్మరాజు భాగ్యలక్ష్మి, ఎద్దు హరీష్, జ్యోతి భాస్కర్, మట్టి బాలరాజ్, మల్యాల అఖిల్ మాల, ఎండి మసూద్, గిద్దల రమేష్, జిల్లా సందీప్, మాసాపేట రవీందర్ రెడ్డి, గుర్రపు బాలరాజు, వేముల వెంకటేష్ గౌడ్, అంబాల ఆగయ్య, ఆముదాల మల్లారెడ్డి, నర్మెట్ట చంద్రమౌళి, దిడ్డిగా రమేష్, మహిళలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు ఇందిరాపార్కు వద్ద మహా సభ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:**

కామారెడ్డి డిక్లరేషన్ అమలుతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలన్న డిమాండ్‌తో సావిత్రీ బాయి పూలే జయంతిని పురస్కరిం చుకొని ఈ నెల 3వ తేదీన ఇందిరా పార్కు వద్ద బీసీ మహాసభ పేరిట తెలంగాణ జాగృతి సంస్థ భారీ సభను తలపెట్టనుంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ట్వీట్ చేశారు. ఎన్నికల సమయంలో బీసీలకు హామీలిచ్చి.. అధికారంలోకి వచ్చాక వారికి కాంగ్రెస్ ప్రభుత్వం వెన్నుపోటు పొడిచిందని కవిత ధ్వజమెత్తారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇప్పుడు అటకెక్కాయని విమర్శించారు. సావిత్రీ బాయి పూలే జయంతి సందర్భంగా సామాజిక న్యాయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వానికి గుర్తు చేయడానికి రేపు ఉదయం 11 గంటలకు ఇందిరా పార్కు వద్ద బీసీ మహాసభ నిర్వహిస్తున్నట్లు కవిత తెలిపారు. బీసీ మహాసభ పోస్టర్‌ను బుధవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో కవిత ఆవిష్కరించారు.

# చెట్టును ఢీకొట్టిన ఆటో.. 15 మంది కూలీలకు గాయాలు

**మెదక్, అక్షిత ప్రతినిధి:**

కారును తప్పించబోయి ఓ ఆటో చెట్టును ఢీ కొట్టడంతో పలువురు కూలీలు గాయపడ్డారు. ఈ విషాదకర సంఘటన మెదక్ జిల్లా శివ్వంపేట మండలం చిన్న గొట్టిముక్కల వద్ద గురువారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. ఎదురుగా వస్తున్న కారును తప్పించబోయి ఆటో చెట్టును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న 15 మంది కూలీలకు గాయాలయ్యాయి. గమనిం చిన స్థానికులు క్షతగాత్రులను నర్సాపూర్ ఏరియా హాస్పిటల్‌కు తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.